## మండలంలో గాలివాన భీభత్సం

**-నేలకొరిన విద్యుత్ స్తంభాలు, భారీ వృక్షాలు**

**వెల్దుర్తి, మార్చి 22, ప్రభాతవార్త:**
వెల్దుర్తి మండలంలో శుక్రవారం సాయంత్రం గాలివాన భీభత్సం సృష్టించింది. ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకొని ఈదురు గాలులుతో కూడిన భారీవర్షం కురిసింది. మండల పరిధిలోని శెట్టిపల్లికలాన్ గ్రామానికిచెందిన చంద్రం అనేవ్యక్తి ఇంటి పైకప్పు రేకులు ఈదురు గాలులకు ఎగిరిపోయాయి. అలాగే బండపోసాన్‌పల్లి గ్రామంలో భారీచెట్లు, విద్యుత్‌స్తంభాలు గాలివానకు నేల కొరిగాయి. గ్రామానికిచెందిన గుండు మహేష్, మ్యాదరి నర్సింలు ఇళ్లపై రేకులు ఎగిరిపోయాయి. చింతల కిష్టయ్య ఇంటిపై రేకులు పూర్తిగా ఎగిరిపోవడంతో దాదాపు లక్షరూపాయలనష్టం సంభవించినట్లు బాధితుడు తెలిపాడు. సుమారు పది ఎకరాల్లో మామిడికాయలు రాలిపోయాయి.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## ఎల్ఆర్ఎస్ చెల్లించినవారికి వెంటనే ప్రొసీడింగ్స్

**-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డిబ్యూరో, మార్చి 22, ప్రభాతవార్త:**
ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగాచేపట్టిన ఎల్ఆర్ఎస్ రుసుము రాయితీపథకం కింద డబ్బులుచెల్లించినవారికి వెంటనేప్రొసీడింగులు అందజేయాలని జిల్లాకలెక్టర్ క్రాంతివల్లూరు జిల్లాలోని రెవిన్యూ,మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌నుండి టెలికాన్ఫిరెన్స్ ద్వారా జిల్లాలోని మున్సిపల్‌కమిషనర్లు,ఎంపిడిఓలు,ఎంపిఓలు,పంచాయతీకార్యదర్శులతో మాట్లాడారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎల్ఆర్ఎస్‌కురుసుముచెల్లించిన దరఖాస్తుదారులకు వెంటనే ప్రొసీడింగ్సు అందజేయాలన్నారు. ఎల్ఆర్ఎస్‌దరఖాస్తుదారులకు25శాతంరాయితీపై అవగాహనకల్పించి100దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించేలా అవగాహనకార్యక్రమాలు నిర్వహించాలని జిల్లాకలెక్టర్ వల్లూరుక్రాంతి అధికారులకు సూచించారు.ఇందుకోసం ప్రచారమాధ్యమాలను విరివిగా వినియోగించుకోవాలని,ఆటోలద్వారా, మైకల ద్వారా ప్రచారంకల్పించాలని అధికారులకుసూచించారు.ఈటెలికాన్ఫిరెన్స్‌లో సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు.

## పదవతరగతి పరీక్షాకేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

**కొండాపూర్, మార్చి 22, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన కొండాపూర్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఏర్పాటుచేసిన పదవతరగతి పరీక్షాకేంద్రాన్ని జిల్లాకలెక్టర్ క్రాంతివల్లూరు శనివారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా పరీక్షాకేంద్రంలోని వివిధతరగతిగదుల్లో పరీక్షలురాస్తున్న విద్యార్థులను పరిశీలించారు. విద్యార్థులు కోసం ఏర్పాటుచేసిన సౌకర్యాలను పరిశీలించారు. తాగునీటి వసతి కల్పించాలని, విద్యార్థులకు ఆరోగ్యసమస్యలు తలెత్తితే ఓఆర్ఎస్, అత్యవసరమందులు, వైద్య,ఆరోగ్యసిబ్బంది అందుబాటులో ఉండాలనిసూచించారు. ఈకార్యక్రమంలో సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు.

## రెండోరోజు జిల్లాలో ప్రశాంతంగా పదవతరగతి పరీక్షలు

**-జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**



పదవతరగతి పరీక్షాకేంద్రాలను తనిఖీచేసిన జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**సంగారెడ్డి బ్యూరో, మార్చి 22, ప్రభాతవార్త:**
పదవతరగతి పరీక్షలుజరుగుతున్న సందర్భంగా మెదక్‌జిల్లా కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల గురుకులకళాశాల, పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవతరగతి పరీక్షా కేంద్రాన్ని శనివారం జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్ పరిశీలించారు. పరీక్షలనిర్వహణ తీరును నిశితంగా పరిశీలించి విద్యార్థులహాజరు, సిబ్బందిహాజరుగురించి ఆరాతీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీతసమయంలో ప్రశ్నాపత్రాలను తెరిచారా, ఎన్నిగంటలకు ప్రశ్నాపత్రాలు కేంద్రానికి చేరుకున్నాయి, ఆసమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉందా తదితర వివరాలను చీఫ్ సూపరింటెండెంట్‌లను అడిగి తెలుసుకున్నారు. తాగునీటివసతి అందుబాటులో ఉందా,లేదా అనిగమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలుజరిపించాలని చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారులకు సూచించారు. ఎక్కడాకూడా కాపీయింగ్‌కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటితప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా, పక్కాగా పరీక్షలుజరిపించాలని అన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల కళాశాల,పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణలత, చీఫ్‌సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

## అంగన్వాడీకేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**కొండాపూర్, మార్చి 22, ప్రభాతవార్త:**
కొండాపూర్ మండలపరిధిలోని మల్కాపూర్ అంగన్వాడీకేంద్రాన్ని జిల్లాకలెక్టర్ వల్లూరుక్రాంతి శనివారం ఆకస్మికంగా తనిఖీచేశారు. అంగన్వాడీకేంద్రంలో చిన్నారుల ఆరోగ్యపరిస్థితిని, ప్రతిభను పరిశీలించారు. అదేవిధంగా పౌష్టికాహారంకోసం అంగన్వాడీకేంద్రానికివచ్చిన గర్భిణీస్త్రీలు,బాలింతలతో మాట్లాడి అంగన్వాడీకేంద్రంద్వారా వారికి అందుతున్నసేవలనుగురించి వారిని అడిగితెలుసుకున్నారు. సరైన పౌష్టికాహారం తీసుకోవాలని సమయానికి టీకాలు తీసుకోవాలని, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలను వైద్యులసూచనమేరకు వాడాలని మహిళలకుసూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా శిశుసంక్షేమశాఖ అధికారిణి లలితకుమారి, తహసీల్దార్ అనిత, సంబంధితశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి కోతదశకు వచ్చిన తర్వాతనే యంత్రాలు వినియోగించి పంటకోయించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్, మార్చి 22, ప్రభాతవార్త:**
పొలం పూర్తి కోతదశకు వచ్చిన తర్వాతనే యంత్రాలు వినియోగించి పంట కోయించాలని జిల్లా అదనపుకలెక్టర్ నగేష్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశహాల్‌లో వివిధశాఖల అధికారులతో కలిసి హార్వెస్టర్ వాహనాల యజమానులతో ఖరీఫ్ వరికోతలపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అదనపుకలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ప్రస్తుతం వరికోతలు సాగుతున్నందున హార్వెస్టర్ యజమానులు బ్లోయర్ ఆన్‌లో ఉంచాలని, 18-20 మధ్యలో ఆర్పిఎం ఉండాలని, ఏ2-బి1 గేర్ మధ్యలో నడవాలని సూచించారు. పంట పూర్తిగాకోతకు వచ్చినతర్వాత కోయడం ద్వారా తేమశాతం, తాలు, గడ్డి లేకుండా నాణ్యమైనపంట వచ్చే అవకాశం ఉందని, రైతునేస్తం ద్వారా వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, వ్యవసాయశాఖ అధికారులు ప్రతి కొనుగోలుకేంద్రానికి వెళ్లి రైతులకు తగుసూచనలు ఇవ్వాలని సూచించారు. రైతులు ధాన్యం శుభ్రపరిచిన తర్వాతే కొనుగోలుకేంద్రాలకు తీసుకువెళ్లాలని చెప్పారు. జిల్లాలో 496కొనుగోలుకేంద్రాలు ఏర్పాటుచేస్తున్నట్లుచెప్పారు. అధికారులు సమన్వయంతో వ్యవహరించి కొనుగోలుప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.

## కెసిఆర్, హరీష్‌ల అవినీతి, అక్రమాలపైనే నాపోరాటం

**-గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి**

**వర్గల్, మార్చి 22, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో ఇసుక,మట్టి,నీటిదోపిడీ చేసిన కెసిఆర్‌కుటుంబం మరోసారి రాష్ట్రంలో అధికారం చేపడితే పంచభూతాలనుకూడా దోచేసేవారని డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పోరుబాట పాదయాత్రలో భాగంగా శనివారం గౌరారంలో నిర్వహించిన పాదయాత్రలో ఆయన ప్రసంగించారు. కెసిఆర్‌ను బర్తరఫ్ చేయాలని ఇప్పటికే కోర్టులో కొందరు ప్రజాప్రయోజన వాజ్యంవేయగా, భయంతోనే ఆయన అసెంబ్లీకి వచ్చి వెళ్ళినట్లు ఎద్దేవాచేశారు. గజ్వేల్‌ప్రజల సమస్యలు పరిష్కరించకుండా ఎమ్మెల్యేగా జీతభత్యాలు పొందడం భావ్యంకాదని విమర్శించారు. కెసిఆర్‌కుటుంబం అవినీతి, అక్రమాలపై తనపోరాటం కాగా, నమ్మించి నట్టేట ముంచిన కెసిఆర్‌ను నిర్వాసిత గ్రామప్రజలు నిలదీయాలని కోరారు. అంతేకాకుండా మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ల నిర్మాణంతో సర్వం కోల్పోయి అనాథలుగామారిన బాధితులను ఆదుకోవాల్సిన కెసిఆర్ ఫాంహౌజ్‌కే పరిమితం కావడం దురదృష్టకరమని, సిఎం రేవంత్‌రెడ్డికి మాజీమంత్రి హరీష్‌రావు లేఖరాయడంకాకుండా దమ్ముంటే అసెంబ్లీలో నిర్వాసిత గ్రామాల ప్రజల ఇబ్బందులు, సమస్యలను లేవనెత్తాలని డిమాండ్‌చేశారు. కెసిఆర్‌ను గవర్నర్ బర్తరఫ్ చేయాలని డిమాండ్‌తో పోరుబాట పాదయాత్ర చేపట్టి సోమవారం రాష్ట్రగవర్నర్‌కు వినతిపత్రం అందించనున్నట్లు వివరించారు.

# రుణమాఫీ కాక.. రెన్యువల్ చేయక..

**-మొండి బకాయిలుగా మారిన ఖాతాలు**
**-బ్యాంకు వారి నిర్వాహణతో ఇబ్బంది పడుతున్న రైతులు**



నిజాంపేట్‌లోని ఎస్‌బిఐ బ్యాంక్

**నారాయణఖేడ్, మార్చి 22, ప్రభాతవార్త:**
రెండులక్షలకు పైన ఉన్న రైతులు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రుణమాఫీకాని రైతులు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రుణమాఫీకాని రైతులు రుణమాఫీ అవుతుందనే ఆశతో ఉండగానే మొండి బకాయిలుగా మారిన రైతుఖాతాలు. నారాయణఖేడ్‌నియోజకవర్గంలోని నిజాంపేట్ మండలంలోని ఎస్‌బిఐబ్యాంకులో రైతుఖాతాలు మొండిబకాయిలుగామారాయనిచెబుతున్న బ్యాంకు ఫీల్డ్‌ఆఫీసర్, బ్యాంకుమేనేజర్ రైతులను పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. గత ప్రభుత్వంలో రుణమాఫీకాక ఇబ్బందిపడుతున్నతరుణంలో కొత్త ప్రభుత్వం అయినా రుణమాఫీ చేస్తుందని ఆశతో ఎదురుచూసినప్పటికీ ఇప్పటికీ రుణమాఫీకాకపోవడంతో ఖాతాలు మొండిబకాయిగా నిలవడంతో ఇక్కడ మేనేజర్, అక్కడ అధికారులు ఇబ్బంది పెట్టడంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రెండు ప్రభుత్వాల్లో రుణమాఫీకాక ఇబ్బంది పడుతున్న రైతులఖాతాలు మొండిబకాయిలుగా మారాయనిచెప్పి వారివ్యక్తిగత అకౌంట్‌లను హోల్డ్‌లో పెడుతున్నారు. రైతులు బ్యాంకులో రెన్యువల్ చేద్దామనివెళ్లి అడగగా,మీఖాతాలు మొండిబకాయిలుగా మారాయని చెబుతూ లోన్‌డబ్బులు, వడ్డీ మొత్తం కట్టాలని చెపుతున్నారు. మరల రైతులకు లోన్ అమౌంట్ ఇస్తారా అని అడగగా మీపత్రాలు పై ఆఫీసర్లకు పంపించడం జరుగుతుంది, మీకు లోన్‌శాంక్షన్ అయితే ఇస్తాం.. లేదంటే వేచి ఉండాలని బ్యాంక్ ఆఫీసర్లు చెబుతున్నారు.

**రైతుల ఆవేదన...**
మాకు రెండుప్రభుత్వాలలో రుణమాఫీకాక ఇబ్బందిపడుతూ ఉంటే మావ్యక్తిగత అకౌంట్లను హోల్డ్‌లో పెట్టడం ద్వారా చిన్న లావాదేవీల నుండి పెద్ద లావాదేవీల వరకు నిత్యావసరాలకు ఉపయోగించే సరుకులను ఫోన్‌పే, గూగుల్‌పేలను ఉపయోగిస్తున్నతరుణంలో రైతులవ్యక్తిగత అకౌంట్‌లను హోల్డ్‌లోపెట్టడంద్వారా ఇబ్బందిగా మారిందని చెబుతూ ఆవేదనవ్యక్తంచేస్తున్న రైతులు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంవేస్తున్న రైతుభరోసాపథకం డబ్బులు అందులోనే ఉండిపోతున్నాయి.అత్యవసరసమయంలో ఆసుపత్రికివెళ్లాలని అనుకున్నా డబ్బులను ఉపయోగించుకోవడానికి వీలులేకుండాపోతుందని బ్యాంకువారినిర్వాకంపై ఆవేదనవ్యక్తంచేస్తున్న రైతులు.

**రైతుల సమస్యను పరిష్కరించాలి..**
ప్రజాప్రభుత్వం అనిచెబుతూ రైతులు రెన్యువల్‌కు మరల కొత్త లోన్‌లు ఇచ్చేవిధంగా వారి వ్యక్తిగత అకౌంట్‌లను హోల్డ్‌లో నుండి తీయాలని, వారి వ్యక్తిగత అకౌంట్‌లను హోల్డ్‌లోపెట్టద్దని కోరుకుంటుందన్నారు.రైతులసమస్యలపై ఉన్నతాధికారులు ప్రజాప్రభుత్వంవేస్తున్న రైతుభరోసాడబ్బులు తీసుకునేవిధంగా వీలుకల్పించాలని, వారిసమస్యలను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

## పాఠశాలల్లో అత్యవసర మరమ్మతులు: రాహుల్‌రాజ్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**సంగారెడ్డి బ్యూరో, మార్చి 22, ప్రభాతవార్త:**
జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో పాఠశాలల పునఃప్రారంభంనాటికి అత్యవసరమరమత్తులపై ప్రతిపాదనలు సిద్ధంచేసేవిధంగా చర్యలుతీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్‌ఛాంబర్‌లో అన్ని ప్రభుత్వ పాఠశాలల సంక్షేమ శాఖల జిల్లా అధికారులతో పాఠశాలల పునఃప్రారంభం నాటికి అత్యవసర మరమ్మతులపై సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం విద్యాశాఖను బలోపేతంచేసేదిశగా నాణ్యమైన, గుణాత్మకవిద్యనందించే దిశగా కార్పొరేట్‌స్థాయిలో అన్నివసతులు కల్పిస్తుందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో అవసరమైన అత్యవసరమరమ్మతులకు ప్రతిపాదనలుసిద్ధంచేసి పగడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర మరమ్మతులలో మరుగుదొడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని, తాగునీరు సమస్యపై దృష్టి సారించాలని, రూఫ్ లీకేజీ, ప్లంబింగ్, డోర్స్, విండోస్ మరమ్మతులు చేయించాలన్నారు. వసతిగృహాలు, పాఠశాలల్లో సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత సీనియర్ అధికారికి వివరించాలన్నారు. కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ అధికారి జమ్లానాయక్, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, ఎస్సీ సంక్షేమ అధికారి చంద్రకళ, బిసి సంక్షేమ అధికారి జగదీష్, సంబంధిత గురుకులాల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

## ఇంకుడుగుంతల నిర్మాణం విరివిగా చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**



భూగర్భ జలాలపై అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరి క్రాంతి

**కొండాపూర్, మార్చి 22, ప్రభాతవార్త:**
ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా శనివారం మండల పరిధిలోని తెర్పోల్‌గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో జిల్లా భూగర్భజలశాఖ ఆధ్వర్యంలో సహాయ ఎన్‌జీవో స్వచ్ఛందసంస్థ ద్వారా భూగర్భజలాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పాలనాధికారి వల్లూరుక్రాంతి హాజరై,మాట్లాడుతూ నీటి వృధాను అరికట్టాలని, ఇంకుడుగుంతల నిర్మాణం విరివిగా చేపట్టాలని తద్వారా భూగర్భజలాల సంరక్షణకు వీలవుతుందని తెలిపారు. భవిష్యత్‌తరాలకోసం భూగర్భజలాల సంరక్షణపై దృష్టిపెట్టాలని అన్నారు. జిల్లా భూగర్భజలశాఖ అధికారి గంగనర్సిములు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా వ్యవసాయ రంగం భూగర్భజలాలపై ఆధారపడి ఉందని, ఈపరిస్థితుల్లో భూగర్భజలాలు పెంపొందించేందుకు రైతులు పొలాల్లో వర్షపు నీటిని ఒడిసిపట్టడానికి నీటికుంటల నిర్మాణాలను చేపట్టాలన్నారు. భూగర్భజలాల అదనపు వినియోగం, వృధాను నియంత్రించడానికి ఆరుతడిపంటలనెంచుకొని, బిందుసేద్యం పద్ధతులను పాటించాలని తెలిపారు. బోర్‌వెల్‌పాయింట్‌కోసం కొబ్బరికాయ పద్ధతులు మాని రైతులు భూగర్భజలశాఖను సంప్రతిస్తే శాస్త్రీయంగా సర్వేచేసి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల ద్వారా వారి తల్లితండ్రులకు, ఇతరరైతులకు, మహిళలకు భూగర్భజలసంరక్షణపద్ధతులు,నీటిపొదుపు వివరాలను తెలియజేయాలని అన్నారు. జిల్లాపంచాయతీ అధికారి సాయిబాబా, జిల్లా గెజిటెడ్ అధికారులసంఘం అధ్యక్షులు డా.వైద్యనాథ్‌లు మాట్లాడుతూ భూగర్భజలాల ప్రాముఖ్యత, సవాళ్లు, స్థిరమైన భూగర్భజలనిర్వహణచర్యల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం అధికారులు, రైతులు, విద్యార్థులచే జిల్లాకలెక్టర్ వల్లూరుక్రాంతి జలప్రతిజ్ఞ చేయించారు.పాఠశాలవిద్యార్థులకు వ్యాసరచన,చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించి వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ బాలరాజ్, రెవెన్యూ అధికారి ఎస్తేర్, పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్ రవి, ఎడ్యుకేషన్ ఆఫీసర్ దశరథ్, సహాయ భూగర్భ జల శాస్త్రవేత్తలు డా.సంతోష్‌కుమార్, వజీయుద్దిన్, రవి, బాలకృష్ణ, ఎల్లన్న, వ్యవసాయవిస్తరణాధికారి గణేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనశ్రీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్‌యార్డ్‌కు వ్యతిరేకంగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో శ్రీరామ్ యువసేన నాయకులు తదితరులు

**నర్సాపూర్, మార్చి 22, ప్రభాతవార్త:**
నర్సాపూర్ అటవీప్రాంతంలో నిర్మిస్తున్న జిహెచ్ఎంసి డంపుయార్డుకు వ్యతిరేకంగా నర్సాపూర్ పట్టణంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. శనివారం అఖిలపక్షం నాయకులు మాజీ కౌన్సిలర్ గోడ రాజేందర్ ఆధ్వర్యంలో 12వ వార్డు శ్రీరామ్ యువసేన నాయకులు దీక్షలోపాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్‌పట్టణంలో డంపుయార్డుకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న రిలేనిరాహారదీక్షలను ప్రభుత్వం డంపింగ్‌యార్డ్ రద్దుచేసేవరకుకొనసాగిస్తామనితెలిపారు.కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు మాజీకౌన్సిలర్ గోడా రాజేందర్‌తోపాటు12 వవార్డు శ్రీరామ్‌యువసేననాయకులు చౌటివినయ్,రామ్, నితీష్,శ్రీకాంత్,దుర్గాప్రసాద్,నవీన్‌అజిత్,సందీప్,శ్రీను,ఆనంద్,రాజు,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు

**నర్సాపూర్, మార్చి 22, ప్రభాతవార్త:**
నర్సాపూర్ పట్టణంలోని కుమ్మరిసంఘం భవనంలో శనివారం నర్సాపూర్ కుమ్మరిసంఘం ఆధ్వర్యంలో శ్రీ శాలివాహనచక్రవర్తి జయంతివేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శాలివాహనచక్రవర్తి చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నర్సాపూర్‌నియోజకవర్గ కుమ్మరిసంఘం అధ్యక్షులు కుమ్మరి శంకరయ్య ప్రజాపతి, నియోజకవర్గ ప్రధానకార్యదర్శి కుమ్మరి సురేష్‌ప్రజాపతి, నియోజకవర్గ సోషల్‌మీడియా జనరల్‌సెక్రెటరీ కుమ్మరి గణేష్‌ప్రజాపతి, నర్సాపూర్ మండల కుమ్మరిసంఘం అధ్యక్షులు కుమ్మరి నగేష్‌ప్రజాపతి, ఉపాధ్యక్షులు కుమ్మరి గోవయ్యప్రజాపతి, పట్టణ అధ్యక్షులు కుమ్మరి రమేష్‌ప్రజాపతి, పట్టణ ఉపాధ్యక్షులు కుమ్మరి లక్ష్మణ్‌ప్రజాపతి, ప్రధానకార్యదర్శి కుమ్మరి చెన్నయ్య ప్రజాపతి, పట్టణకోశాధికారి కుమ్మరి రాజుప్రజాపతి, మండల సహాయకార్యదర్శి కుమ్మరి రాజుప్రజాపతి, నాయకులు కుమ్మరి కృష్ణప్రజాపతి, కుమ్మరి శ్రీశైలంప్రజాపతి, కుమ్మరి సంజీవప్రజాపతి, కుమ్మరి ఆంజనేయులుప్రజాపతి, కుమ్మరి మధుప్రజాపతి, కుమ్మరి జ్ఞానేశ్వర్‌ప్రజాపతి, కుమ్మరి వెంకటేష్‌ప్రజాపతి, రుస్తుంపేట్ కుమ్మరి ఆంజనేయులు ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**నర్సాపూర్, మార్చి 22, ప్రభాతవార్త:**
నర్సాపూర్ నియోజకవర్గంలో శుక్రవారం కురిసిన అకాలవర్షాలకు,ఈదురుగాలులకునష్టపోయినరైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యేసునీతారెడ్డి శనివారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించారు. ఈసందర్భంగా అకాలవరాల బాధితులను ఆదుకోవాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి స్పీకర్‌నుకోరారు. విద్యుత్‌స్తంభాలను ఏర్పాటు చేయాలని అసెంబ్లీస్పీకర్‌ను ఎమ్మెల్యే సునీతారెడ్డి కోరారు.

## జిల్లాలో పదవతరగతి పరీక్షలు ప్రశాంతం

**-జిల్లా విద్యాధికారి రాధాకిషన్**

**పెద్దశంకరంపేట, మార్చి 22, ప్రభాతవార్త:**
మెదక్‌జిల్లాలో పదవతరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. శనివారం పెద్దశంకరంపేటలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల, జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాలల్లో ఏర్పాటుచేసిన పదవతరగతి పరీక్షాకేంద్రాలను ఆయన ఆకస్మికంగాతనిఖీచేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పదవతరగతిపరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, ఎక్కడాకూడా ఎలాంటి ఇబ్బందులులేకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పరీక్షాకేంద్రాలలోసైతం విద్యార్థులకు అన్నివిధాలా మౌలిక వసతులు ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు.

## ఇఫ్తార్ విందులో మైనంపల్లి



ఇఫ్తార్‌విందులో కాంగ్రెస్ సీనియర్‌నాయకులు మైనంపల్లి హనుమంతరావు

**సంగారెడ్డి బ్యూరో, మార్చి 22, ప్రభాతవార్త:**
రంజాన్‌మాసంలో ఉపవాసదీక్షలో ఉండే ముస్లింలకోసం ఏర్పాటుచేసే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని మెదక్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమాదేవి అన్నారు. శుక్రవారం మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మెదక్ బాలాజీ గార్డెన్‌లో ముస్లిం ఉద్యోగులకు నిర్వహించిన ఇఫ్తార్ విందులో మెదక్ ఆర్డీవో రమాదేవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు, మైనారిటీ సంక్షేమ అధికారి జమ్లానాయక్, ఇతరప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని, ఇఫ్తార్ విందులాంటి కార్యక్రమాలు ప్రజలలో సోదరభావాన్ని పెంపొందిస్తాయన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరంమాదిరిగానే ఈసంవత్సరం రాష్ట్రప్రభుత్వం ముస్లింలకు ఇంత ఘనంగా ఇఫ్తార్‌విందు ఏర్పాటుచేయడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ అధికారి జమ్లానాయక్, తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు, ఇఫ్తార్‌విందులో మతపెద్దలు జావిద్ మోలానా, ఖాబిల్, ఫజల్ అడ్వకేట్, మిల్లీ అసోసియేషన్ అధ్యక్షులు ఒమర్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సూఫి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్, కాంగ్రెస్ మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షులు మజర్, సయ్యద్ ఒమర్‌మోహియుద్దీన్, మునీర్ మొహియుద్దీన్, తాహెర్, హైమద్ అలీబేగ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల అరెస్ట్‌లు సిగ్గుచేటు

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు**

**నర్సాపూర్, మార్చి 22, ప్రభాతవార్త:**
అసంఘటిత కార్మికులు తమకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని శుక్రవారం చలో హైదరాబాద్ నిర్వహిస్తుండగా రాష్ట్రప్రభుత్వం ధర్నాకు అనుమతులు ఇచ్చినట్లే ఇస్తూ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటని సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మండిపడ్డారు. శనివారం నర్సాపూర్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధంచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత కార్మికులు లేనిదే ప్రభుత్వానికి ఆదాయం ఎక్కడినుండివస్తుందని అన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంకోసం రెక్కలుముక్కలు చేసుకొని కష్టపడుతున్న రవాణారంగకార్మికులు,హమాలీకార్మికులకు ఎటువంటిసంక్షేమబోర్డు లేకుండాపోయిందని ఆవేదనవ్యక్తంచేశారు. అక్రమంగా అరెస్టులుచేయడంమూలంగా ఉద్యమాలను ఆపలేరని, ఉద్యమాలను ఆపాలనిచూసిన గతప్రభుత్వాలను గద్దె దించిన చరిత్ర కార్మిక ఉద్యమాలకు ఉందనిగుర్తుచేశారు. ఈకార్యక్రమంలో అసంటిత రవాణారంగం, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**వెల్దుర్తి, మార్చి 22, ప్రభాతవార్త:**
ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి రైతు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని మంగళపర్తిగ్రామంలో శనివారంఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళపర్తి గ్రామానికి చెందిన గద్దె దశరథ వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఉదయం పొలం వద్దకు వెళ్లి బోరు మోటార్ స్టార్టర్‌ను ఆఫ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతిచెందాడు. మృతుడి కుమారుడు గద్దె రఘు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## యువతి అదృశ్యం

**వర్గల్, మార్చి 22, ప్రభాతవార్త:**
ఇంటినుండి వెళ్ళిన యువతి అదృశ్యమైన సంఘటన వర్గల్ మండలంలోని నాచారం గ్రామంలో చోటుచేసుకుంది. గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నాచారం గ్రామానికిచెందిన పర్స కిష్టయ్య కూతురు పర్స కృపారాణి(20) శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు గ్రామంలోని కుట్టుమిషన్ షాపులో మిషన్‌కుట్టడం నేర్చుకుంటాననిచెప్పి వెళ్ళింది. తిరిగి ఇంటికి రాకపోవడంతో బంధువుల ఇళ్లలో, పరిసరాల్లోవెతకగా ఆచూకీ లభించకపోవడంతో గౌరారం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదుచేశారు. ఈమేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## 42 శాతం రిజర్వేషన్‌లకు పార్లమెంట్‌లో కేంద్రం చట్టం తీసుకురావాలి



సమావేశంలో మాట్లాడుతున్న తలకొక్కుల రాజు

**సైఫాబాద్, మార్చి 22 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం బిసిలకు విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ తీసుకువచ్చిన చట్టానికి పార్లమెంట్‌లో అమోదం చేయాలని ఓబిసి లాయర్స్ జాక్ కే ంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. చట్టానికి ఉన్న అవరోధాలను తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ ద్వారా చట్టం తీసుకువచ్చి రాష్ట్రపతి అమోద ముద్ర పొందేలా చూడాలని జాక్ నాయకులు కోరారు. లేని పక్షంలో తమ జాక్ అన్ని ఓబిసి సంఘాలతో కలిసి ఐక్య కార్యాచరణతో ఉద్యమిస్తుందని జాక్ హెచ్చరించింది. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాక్ చైర్మన్ తలకొక్కుల రాజు, పిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్, ఓబిసి డెమొక్రటిక్ కన్వీనర్ కోలా జనార్థన్ తదితరులు మాట్లాడుతూ ఈ నెల 31న అన్ని సంఘాలతో ఐక్య కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేసుకుని రౌంట్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తామని చెప్పారు. స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శాసన సభలో బిల్లు అమోదించిందనకు, ఇందుకు సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు అభినందనలు తెలిపారు. ఈ చట్టంతో న్యాయపరంగా అన్ని లోయర్ కోర్టుల నుంచి హైకోర్ట్ వరకు ఉన్నటువంటి ఏజిపి, జిపి, అన్ని పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పోస్టుల నియామకాల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే జాక్ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జెఎసి ప్రతినిధులు పొన్నం దేవరాజ్‌గౌడ్, పూస మల్లేశం, టి.రాహుల్, వంశీకృష్ణ, కొండూరి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్‌లో చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, డైరెక్టర్ వెంకట్ రెడ్డి

**మెహిదీపట్నం, మార్చి 22, ప్రభాతవార్త :** మార్కెట్‌లోని రైతులు, వ్యాపారుల సమస్యలు పరిష్కరించడానికి మార్కెట్ పాలకమండలి నిరంతరం కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ అన్నారు. వేసవికాలం ప్రారంభం కావడంతో శనివారం మార్కెట్ ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. మార్కెట్ కు వచ్చే రైతులు, వ్యాపారులు, కొనుగోలుదారులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మార్కెట్లో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్ రావు గారి వెంకటరెడ్డి, మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ నాయక్ అధికారులు మహేష్, రైతులు, వ్యాపారులు, కొనుగోలుదారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలి

**- డిప్యూటీ కమిషనర్ శశిరేఖ**

**మెహిదీపట్నం, మార్చి 22, ప్రభాతవార్త :** ఈ ఆర్థిక సంవత్సరం 31 మార్చి 2025 నాటితో ముగుస్తున్నందున తక్షణమే ఆస్తిపన్ను, ట్రేడ్ లైసెన్స్ పన్నులు చెల్లించాలని జిహెచ్ఎంసి కార్వాన్ 13 సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖ కోరారు. శనివారం సర్కిల్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ...ఈ ఆర్థిక సంవత్సరం 24 కోట్ల 42 లక్షలు టార్గెట్ గా నిర్మించడం జరిగిందని, ఇప్పటివరకు 19 కోట్ల 26 లక్షలు వసూలు చేశామని వివరించారు. ఇంకా 5 కోట్ల 16 లక్షలు రావాల్సి ఉందన్నారు. పేరుకుపోయిన ఇంటి పన్ను వడ్డీ పై 90 శాతం రాయితీ కల్పించామని అదేవిధంగా 2025 2026 ఆర్థిక సంవత్సరానికి గాను ఏప్రిల్ నెలలో ఎర్లీ బర్డ్ ను 5 శాతం రాయితీ కల్పించామని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించండి : కార్పొరేటర్


ఇఇకి వినతి పత్రం అందిస్తున్న కార్పొరేటర్

**అల్వాల్, మార్చి 22 పభాతవార్త:** సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇఇ చిన్నారెడ్డికి అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వినతి పత్రం అందించారు. గంగపుత్ర కాలనీలో కమ్యూనిటీ హాల్, రెండు చెరువులులో గుర్రపు డెక్క తొలగింపుకు నిధులు కేటాయించాలని కార్పొరేటర్ కోరారు. సమస్యలు పరిష్కారానికి ఇఇ హామీ ఇచ్చారని శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. డివిజన్ సమగ్రాభివృద్ధికిరాజకీయాలకు అతీతంగా అధికారులు పని చేయాలన్నారు.

మాదాపూర్‌లో నాలా మీద నవజాత శిశువు మ ృతదేహం

## వర్షపు నీటిలో శిశువు మృతదేహం

**- కొట్టుకువచ్చినట్లు అనుమానం**

**సైబరాబాద్ ప్రతినిధి, మార్చి 22 ప్రభాతవార్త :** హైటెక్‌సిటీ పరిధిలోని ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ఓ డ్రైనేజీ నాలా మీద నవజాత శిశువు మృతదేహం కనిపించడం సంచలనంగా మారింది. రోజుల వయస్సు ఉన్న నవజాత మగ శిశువు మృతదేహం లభించడంతో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి కొట్టుకువచ్చిందా, లేక ఎవ్వరైనా కర్కశులు పారవేశారా అనే విషయంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... మాదాపూర్ శిల్పారామం సమీపంలోని ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న మెడికవర్ ఉమెన్స్ అండ్ చైల్డ్ ఆసుపత్రి సమీపంలో గల నాలా మీద ఓ నవజాత మగ శిశువు మ ృతదేహం పడిఉంది. శనివారం తెల్లవారు జామున 5 గంటల ప్రాంతంలో మెడికల్ హాస్పిటల్‌లో పనిచేసే సెక్యూరిటీ సిబ్బంది నమాజ్ కోసం వెళ్తూ డ్రైనేజీ నాలా మీద ఉన్న శిశువు మృత దేహాన్ని గుర్తించి ఆసుపత్రి డ్యూటీ డాక్టర్‌కు సమాచారం అందించాడు. దీంతో సంఘటనా స్థలికి చేరుకున్న డ్యూటీ డాక్టర్ అప్పటికే శిశువు మృతి చెందినట్లు ధృవీకరించాడు. రోజుల వయస్సు ఉన్న నవజాత మగ శిశువు మృతదేహంపై పోలీసులకు సమాచారం అందించగా, సంఘటనా స్థలికి చేరుకున్న మాదాపూర్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కాగా శిశువు మృతదేహం రాత్రి కురిసి న వర్షానికి కొట్టుకొని వచ్చి బస్‌స్టాపు ముందు ఉన్న చెత్తతో నిలిచిపోయి ఉంటుందా, లేక ఎవ్వరైనా అక్కడే పడవేసి ఉంటారా అనే కోణంలో విచారిస్తున్నారు. ఈమేరకు మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## జాతీయ అటవీ దినోత్సవం సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ వాలెంటీర్ల ర్యాలీ


ఏకోక్లబ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలెంటీర్ల ర్యాలీ.

**బేగంపేట మార్చి 22,ప్రభాతవార్త**

జాతీయ అటవీ దినోత్స వం ,జాతీయ జలదినోత్స వాలను పురస్కరించుకొని బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఐదు యూనిట్లు మరియూ ఏకో క్లబ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు,ఏకో క్లబ్ విధ్యార్థినులు కళాశాల ప్రాంగణం నుంచి బేగంపేట ప్లై ఓవర్ వరకు ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.పద్మావతి మాట్లాడుతూ అడవుల సంరక్షణతో పాటే మానవాళి మనుగడ ముడిపడి ఉందని,దీన్ని దృష్టిలో ఉంచుకొని విధ్యార్థినులు అందరూ మొక్కలు నాటుతూ నీటి సంరక్షణను పరిరక్షించాలని ,ప్రతి నీటి బిందువు ఎంతో అమూల్యమైందని,మానవాళి మనుగడకు ఎంతో అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కరరెడ్డి,హలో ఐక్యూ ఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ శరణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ జీ.నరసింహులు, డా,ప్రసన్న,సరిత,మధుకర్‌రావు,వెంకటేశ్వర్లు,ఏకో క్లబ్ కన్వీనర్ డాక్టర్ ఉష,డాక్టర్ స్నేహ అధ్యాపక బృందం పాల్గొన్నారు.విధ్యార్థినీ విధ్యార్థులు అటవీ సంరక్షణ గురించి జాతాయ జలదినోత్స వం సందర్భంగా ప్లే కార్డులు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాలెంటీర్లకు విద్యార్థినులను కళాశాల అధ్యాపక బృందం అభినందించింది.

## ఒకే దేశం ఒకే ఎన్నికకు మద్దతుగా సదస్సు



కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ ఎమ్మెల్సీ రామ్‌చందర్‌రావు తదితరులు

**చిక్కడపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:** ప్రకాశం అధ్యయన అభివృద్ధి సంస్థ ట్రస్ట్ నిర్వహణలో శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా దీక్షితులు కళా వేదిక పై వొక దేశం వొకే ఎన్నిక అంశం పై మద్దతు ఇస్తూ సదస్సు నిర్వహించారు ప్రధాన వక్తగా పాల్గొన్న సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది నారపరాజు రామచంద్ర రావు మాట్లాడుతూ దేశం అంతా పార్లమెంట్ కు రాష్ట్రాల లోని శాసన సభలకు ఎక కాలం లో ఎన్నికలు నిర్వహించటం వల్ల ప్రభుత్వ నిధుల పొదుపు చేయవచ్చు అన్నారు వివిధ ప్రాంతాలలో తరచూ ఎన్నికల కు వెళ్ళటం ద్వారా ఎన్నికల వ్యయం భారం గా మారుతోందని చెప్పారు అవినీతి అక్రమాలకు అడ్డుకట్టు వేసే అవకాశం వుందని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సుస్థిర త తో పాలన చేసే వీలు కలుగుతుంది అని అభిప్రాయ పడ్డారు సంస్థ చైర్మన్ డాక్టర్ పి మోహన్ రావు మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం గ్రామభుదయం గ్రామ స్వరాజ్యం కోసం విశేష కృషి చేసారు అని వివరించారు ఏక కాలం లో దేశం అంతా ఎన్నికలు నిర్వహించటం వల్ల గాంధీజీ ప్రకాశం ఆకాంక్షించిన గ్రామ స్వరాజ్యం కార్య రూపం దాల్చేందుకు అవకాశం కలుగుతుంది అని చెప్పారు ప్రకాశం అధ్యయన కేంద్రం పార్టీ లకు మరే ప్రలోభాలు లేకుండా దేశ అభ్యున్నతి కోసం తన వంతు కృషి చేస్తోంది అని చెప్పారు.ఎట్టి పక్ష పాత వైఖరి లేకుండా దేశం లో అన్ని ఎన్నికలు ఒకే సమయం లో నిర్వహించటం వల్ల కలిగే ప్రయోజనాలు సమాజానికి తెలుపెందుకె ఈ సదస్సు అని చెప్పారు వేదిక పై కార్యదర్శి నిరంజన్ దేశాయి నివేదిక సమర్పించగా సభ్యులుసూర్య ప్రకాష్ రామమోహన్ రెడ్డి,రాజ శేఖర్ గుండల్ రెడ్డి చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

## విఖ్యాత నాట్యగురు పద్మశ్రీ నటరాజ రామకృష్ణకు నృత్యనీరాజనం


సన్మానగ్రహీతలైన నృత్యగురువులు, కళాకారులతో పద్మామోహన్, వంశీరామరాజు తదితర సంస్థ సభ్యులు

**నాంపల్లి, మార్చి 22 ప్రభాతవార్త :** ప్రఖ్యాత ఆంధ్ర, లాస్య, పేరిణి నృత్యాల సృష్టికర్త, విఖ్యాత నాట్యగురువు పద్మశ్రీ నటరాజ రామకృష్ణ 102వ జయంతిని పురస్కరించుకొని ప్రముఖ సాంస్కృతిక సంస్థ స్వరనర్తన దశమ వార్షికోత్సవ వేడుకల్లో సంస్థ వ్యవస్థాపకురాలు దెందులూరి పద్మమోహన్, కర్నాటి నవత నిర్వహణలో గురు నటరాజ రామకృష్ణకు నృత్యనీరాజనం అర్పించారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో శనివారం జరిగిన ఈ నృత్యనీరాజనంలో కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార స్వీకర్త, ప్రఖ్యాత నాట్యగురు కళాకృష్ణ నేతృత్వంలో 1965-86 సంవత్సరాల మధ్య నటరాజ రామకృష్ణ వద్ద ఆంధ్రనాట్యం, పేరిణి నృత్యాలను అభ్యసించిన 12మంది శిష్యులు ఆంధ్రనాట్యం, పేరిణి నృత్యరీతుల్లో వివిధ అంశాలను ప్రదర్శించి తమ గురువుకు నృత్యనీరాజనం కావించారు. ఈ కార్యక్రమానికి అతిథులు విచ్చేసిన నళినిమోహన్ ఐఎఫ్ఎస్., కూచిపూడి నాట్యగురు డా. భాగవతుల సేతురామ్, కథక్ నాట్యగురు అంజిబాబు, కళాకృష్ణలు నటరాజ రామకృష్ణతో తమకున్న అనుబంధాన్ని పంచుకొని ఆంధ్ర, పేరిణి నృత్యాల అభ్యున్నతికి ఆయన చేసిన కళాసేవలను కొనియాడారు. చివరిగా సంస్థ వ్యవస్థాపకురాలు పద్మామోహన్ వంశీరామరాజు, సునీల, సంధ్య, పవన్, కల్పన, సంతోష్, నికిత తదితరుల చేతులమీదుగా నాట్యగురువులు,కళాకారులు, వాద్యబృందాన్ని ఘనంగా సత్కరించారు.

## రేవంత్‌సర్కార్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**-యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్ యాదవ్**

**చిక్కడపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికారంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సి న బాధ్యత ప్రతి కార్యకర్త, నాయకుడిపై ఉందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అరవిత్‌కుమార్ యాదవ్ అన్నారు. శనివారం ఆర్టీసి క్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి దేవాలయం చైర్మన్ మారిశెట్టి నర్సి ంగరావు ఆధ్వర్యంలో అరవింద్‌కుమార్‌యాదవ్‌కు ఘనంగా సత్కరించే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జిలల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుండు జగదీశ్‌బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శీలం సత్యనారాయణ, గుర్రం శంకర్, అభిషేక్ కెన్నడీ, హాఫీజ్, సాయిరామ్, పాశం అనీల్, విడి.కృష్ణ, దినేష్, కిట్టు, బాబురావు, భాస్కర్ అస్లామ్, మేడి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్ సీతారామాంజనేయ దేవాలయం పునర్నిర్మాణ కమిటీ ప్రమాణస్వీకారం


రాంనగర్ సీతారామాంజనేయ దేవాలయం పునర్నిర్మాణ కమిటీ ప్రమాణస్వీకారం చేసిన దృశ్యం

**చిక్కడపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:**

రాంనగర్ సీతారామాంజనేయ దేవాలయం పునర్నిర్మాణ కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమం శనివారం ఆలయం ప్రాంగణంలో జరిగింది. ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్ కుమార్ యాదవ్ హాజరై ప్రసంగించారు. చైర్మన్ గా వి.ఆనంద్ ముదిరాజ్, ట్రస్ట్ సభ్యులుగా గోవర్ధన్ రెడ్డి, రాంచందర్, జి. మీనా, యాదగిరి, ప్రశాంత్ ప్రమాణస్వీకారం చేసినవారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం ఈఓ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆనంద్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆలయం అభివృధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. భక్తులు, ఇతర ప్రముఖులు ఆలయం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. తన నియామకానికి కృషిచేసిన మాజీ ఎంపి ఎం.అంజన్‌కుమార్ యాదవ్,రాజ్యసభ సభ్యుడు అనీల్‌కుమార్ యాదవ్, ఎం. అరవింద్‌కుమార్ యాదవ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## డిఎన్ఎం కాలనీ ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని


ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

**సంజీవరెడ్డి నగర్,మార్చి 22 ప్రభాతవార్త:** సనత్ నగర్‌లోని డిఎన్ఎం కాలనీలో శనివారం సాయంత్రి నిర్వహించిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు ఎంతో పవిత్రంగా, గొప్పగా రంజాన్ పండుగను జరుపుకుంటారన్నారు. రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఐక్యతను చాటుతాయన్నారు. ఈ ఇఫ్తార్ విందులో రహీం, ఖలీల్, జమీర్, నోమాన్, అబ్రార్,ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధాంశాలతో నృత్యసంద్రమైన అభినయ నాట్యప్రవాహ


నాట్యప్రవాహ నృత్యప్రదర్శనల్లో ఒక దృశ్యం

**రవీంద్రభారతి, మార్చి 22 ప్రభాతవార్త :**

ప్రఖ్యాత నాట్యకళాసంస్థ అభినయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి రవీంద్రభారతి ప్రధానమందిరంలో నాట్యప్రవాహ శీర్షికన అభినేత్రి గురు ప్రమోద్ కుమార్‌రెడ్డి, భారత రంగస్థలి అకాడమీ గురు కోకా విజయలక్ష్మి, నృత్యాలయం గురు ఎన్.లక్ష్మి, కందుల కూచిపూడి నాట్యనిలయం గురు జి.రవిలకు చెందిన 80 మంది శిష్యులు వివిధ అంశాల అద్భుత నృత్యప్రదర్శనలతో నృత్యసంద్రమై విచ్చేసిన అశేష కళాప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. కళాకారుల నాట్యప్రవాహ ముందుగా స్వరజతిలో గణపతి కౌత్వంతో ప్రారంభమై బ్రహ్మాంజలి, గోవింద గోవింద, ఆనందతాండవం, మూషికవాహన; శివాష్టకం, అదివో అల్లదివో శ్రీహరివాసము, ముద్దుగారే యశోద; నమఃశివాయతే, తక్కువేమి మనకు, రామాయణశబ్దం, జనుత శబ్దం, కృష్ణంకలియసఖీ తదితర మరెన్నో అంశాలను నృత్యకళాకారులు లయ శృతిబద్ధంగా, అద్భుత హావభావ ప్రదర్శనలతో అలరించి మైమరపించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గౌరవ అతిథులు డా. మామిడి హరికృష్ణ, వినోద్‌కుమార్, డా. నిర్మల, డా. ప్రమోద్‌కుమార్, డా. కోకా విజయలక్ష్మి తదితరులు నాట్యప్రవాహలో పాల్గొన్న కళాకారులను ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు.

## శ్రీరామ ఉత్సవాలపై చర్చ


సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి గోవింద్‌రాఠి

**గోషామహల్,మార్చి 22ప్రభాతవార్త:** భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ కమిటి సమావేశంలో ఏప్రిల్ 6 తేదిన నిర్వహించే శ్రీరామ నవమి ఉత్స వాలపై ప్రత్యేక చర్చ చేసినట్లు సమితి అధ్యక్షులు డాక్టర్ భగవంత్‌రావు, ప్రధాన కార్యదర్శి గోవింద్‌రాఠిలు తెలిపారు.సుల్తాన్‌బజార్‌లోని హస్మంత్‌గంజ్‌లో జరిగిన సమావేశంలో ప్రతి యేటా మాదిరిగానే ఈయేడు కూడా శ్రీరామ నవమి ఉత్స వాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకుగాను ప్రత్యేకకార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు.ఏప్రిల్ 6వ తేదిన జరిగే శ్రీరామ నవమికి ముఖ్యఅతిథులను ఆహ్వానించాలని కమిటి తీర్మానం చేసినట్లు చెప్పారు.మరింత రామ భక్తులు నగరానికి అనుసంధానం కావాలన్నారు.మాజీ కార్పొరేటర్ మెట్టువైకుంఠం,బిజెపి నాయకులు మహేందర్‌వ్యాస్ తమ అభిప్రాయాలను తెలుపుతూ,కార్యకర్తలు ముందుకు రావాలని కోరారు.ముఖ్యఅతిథులను ఆహ్వానించే భాధ్యతను రామరాజుకు అప్పగించినట్లు చెప్పారు.శ్రీరామ శోభ యాత్రను విజయవంతం చేసేందుకుగాను రామభక్తులతోపాటు,హిందువులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో వై.బాబుగురు,కరోడిమల్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానికత పునరుద్ధరణకు“ ఏప్రిల్ 24 ఛలో హైదరాబాద్

**-317 జీవో బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయ జెఏసి**


పోస్టర్ ఆవిష్కరిస్తున్న విజయ్‌కుమార్, నాగేశ్వర్‌రావు, మధుసూధన్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్, మార్చి 22,ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని 317 జిఒ బాధిత ఉద్యోగులకు స్థానికత పునరుద్ధరణకు తక్షణ చర్యలు చేపట్టాలని జిఒ 317 బాధిత ఉద్యోగులు, ఉపాధ్యాయుల జెఎసి ప్రతినిదులు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. డాక్టర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14లోపు తమ స్థానికత అంశంపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే, ఏప్రిల్ 24న చలో హైదరాబాద్ కార్యక్రమం చేపడుతామని దీనికి 30 ప్రభుత్వ విభాగాల్లోని 10వేల మంది బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొంటారని తెలిపారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జెఎసి చైర్మన్ టి.విజయ్ కుమార్, సెక్రటరీ జనరల్ నాగేశ్వర్ రావు, కన్వీనర్ పి.మధుసూదన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల సర్దుబాటు పేరిట హడావూడిగా జి. ఒ.317 తెచ్చి తమ జీవితాలను చీకటిమయం చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకొచ్చిన 48 గంటల్లోనే జిఒ 317 బాధిత ఉద్యోగులకు న్యాయం చేస్తానని అప్పటి పిసిసి అధ్యక్షుడు, ప్రస్తుతం సిఎం రేవంత్ రెడ్డి హామీనిచ్చారని గుర్తుచేశారు. కేంద్రానికి లేఖ రాసి కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సహకారంతో 317 జిఒ బాధిత ఉద్యోగులకు రెండు, మూడు నెలల్లోనే న్యాయం చేస్తామని 2024 డిసెంబర్ 19న శాసనమండలిలో మంత్రి శ్రీధర్ బాబు హామీనిచ్చినా ఇప్పటి వరకు ఎలాంటి ముందడుగు పడలేదన్నారు. తమ బాధలు విన్నవించడానికి సిఎం రేవంత్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇవ్వాలని, తమకు స్థానికత కల్పించి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో జెఎసి సెక్రటరీ పి. సందీప్, కోశాధికారి ఎం. వినోద, చాముండేశ్వరి, ఆనంద్ కుమార్, కె.మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కరాటే ఉచిత శిక్షణ పోస్టర్‌ను ఆవిష్కరించిన డిసిపి బాలస్వామి


కరాటే ఉచిత శిక్షణ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి, చిత్రంలో అదనపు డిసిపి జె.నర్సయ్య,జీ.వి.ఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్, మార్చి 22 ప్రభాతవార్త**

నిరుద్యోగ యువతకు ఉచితంగా కరాటే టీచర్ ట్రైనింగ్ కోర్సును అందించేందుకు జివిఆర్ కరాటే అకాడమీ చేపట్టిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఈస్ట్ జోన్ డీజీపీ బి.బాలస్వామి ఆవిష్కరించారు. శనివారం అంబర్‌పేటలోని డిసిపి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు డిప్యూటీ పోలీస్ కమిషనర్ జె. నర్సయ్య, జీవిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిపి బాలస్వామి మాట్లాడుతూ, కరాటే కేవలం ఓ మార్షల్ ఆర్ట్ మాత్రమే కాకుండా, యువతలో క్రమశిక్షణ, ధైర్యసాహసం, నైతిక విలువలు పెంపొందించే సాధనమని పేర్కొన్నారు. మహిళల రక్షణ, యువత అభివృద్ధి, స్వీయరక్షణ నైపుణ్యాలను నేర్చుకోవడానికి కరాటే ముఖ్యమైన సాధనమని ఆయన చెప్పారు, జివిఆర్. కరాటే అకాడమీ ఉచితంగా ఈ శిక్షణ అందిస్తుండటం అభినందనీయమని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన సూచించారు. అడిషనల్ డి.సి.పి జె. నర్సయ్య మాట్లాడుతూ నిరుద్యోగ యువత కరాటేలో శిక్షణ పొందడం వల్ల ఉపాధి అవకాశాలు మెరుగతాయాన్ని ఆయన చెప్పారు. యువత మంచి మార్గంలో ప్రయాణించడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఇంటర్మీడియట్,డిగ్రీ పాస్/ఫెయిల్ విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొనే ఆసక్తిగలవారు,క్రీడా నేపథ్యం ఉన్న యువతీ, యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ ఎస్. సోమేశ్వరరావు, రాష్ట్ర జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బి. లక్ష్మయ్య ,రాష్ట్ర డిగ్రీ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎ. బాలరాజు జివిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్ రెడ్డి అకాడమీ సీనియర్ బ్లాక్ బెల్ట్ సుభాష్ మరియు అమృత రెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే

**-ఎంపి ఆర్.కృష్ణయ్య, రాజారాం యాదవ్**


సమావేశంలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య,రాజారాం యాదవ్, గౌరీశంకర్, విజెఆర్ నారగోని తదితరులు

**హైదరాబాద్, మార్చి 22,ప్రభాతవార్త:**

కులగణన లెక్కల ఆధారంగా తక్షణమే స్థానిక సంస్థలతోపాటు విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో “బీసీ బిల్లు స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగ రంగాల్లో తక్షణమే రిజర్వేషన్ల అమలు కోసం ఉద్యమ కార్యాచరణ“ అనే అంశంపై బీసీ జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీసీలను మోసం చేసేందుకే కేంద్రంపైకి నెడుతోందని ఆయన ఆరోపించారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పెంచుకునే అవకాశం ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని ఆర్. కృష్ణయ్య విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రెండు జీవోలు తెచ్చి స్థానిక సంస్థలతో పాటు విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం చేసి ప్రభుత్వం మెడలు వంచుతామని హెచ్చరించారు. కొంతమంది తాబేదారులను పెట్టుకొని సన్మానాలు, చప్పట్లు కొట్టించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అసలు బీసీ ఉద్యమం అంటే ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. కేవలం కులగణన చేసి చేతులు దులుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వైఖరిని బీసీ సమాజానికి తెలియజేస్తామన్నారు. కోర్టుల బూచి చూపి.. 9వ షెడ్యూల్ పేరుతో బీసీలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నారని రాజారాం యాదవ్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త అశోక్ సార్, కొండూరి సత్యనారాయణ,ఒరుగంటి వెంకటేష్ గౌడ్, అల్లంపల్లి రాంకోటి, రామ్మూర్తి గౌడ్, శ్రీనివాస్ నేత, మేకల క్రిష్ణ, డా.కర్నాటి శ్రీనివాస్, కొంగర నరహరి తదితరులు పాల్గొన్నారు.

## నీరే మనకు ప్రాణాధారం : డాక్టర్ రాజు

**నిజాంపేట్, మార్చి 22, ప్రభాతవార్త**


పక్షుల కొరకు నీటిని ఏర్పాటు చేస్తున్న డాక్టర్ ఎమ్ఆర్ఎస్ రాజు

ప్రాణవాయువు తరువాత నీరే మనకు ప్రాణాధారమని డాక్టర్ ఎమ్ఆర్ఎస్ రాజు అన్నారు. ప్రపంచ జల దినోత్స వం సందర్భంగా యూత్ ఫర్ సేవ వాలంటీర్ల ఆధ్వర్యంలో నీటి సద్వినియోగం, నీటి కాలుష్య నివారణ, వాన నీటి సంరక్షణ తదితర అంశాలపై శనివారం అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఎమ్ఆర్ఎస్ రాజు మాట్లాడుతూ నీటిని వృధా చేయకుండా పరిమితంగానే వాడుకుందామని, వాననీటిని సంరక్షిద్దామని అన్నారు. నీటి వనరులను కాలుష్యం నుండి కాపాడుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం పిచ్చుకలు ఇతర పక్షుల నీటి అవసరాలకై నిజాంపేట కార్పొరేషన్ వివిధ ప్రాంతాలలోని చెట్లకు నీటి కుండీ(ఉట్టి)లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ భరత్ ముఖ్, సత్య కాటేపల్లి, కల్యాణి, భారతి, రామ నారాయణ, లక్ష్మీ రామారావు, నవీన్ చంద్ర, మధు, శ్రీనివాస్, సూర్యానారాయణ తదితర స్వయం సేవకులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

## పేదలకు సిఎం సహాయ నిధి వరం : నరేష్


సీఎం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న మణికొండ మాజీ సర్పంచ్ యాలాల నరేష్.

**నార్సింగి, మార్చి 22 ప్రభాతవార్త :** నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరంగా మారిందని మణికొండ మాజీ సర్పంచ్ యాలాల నరేష్ పేర్కొన్నారు. శనివారం మణికొండ మున్సిపల్ నెమలీనగర్‌కు చెందిన బ్రహ్మయ్య చారీ ఆసుపత్రి ఖర్చుల కోసం రూ.34.వేల సీఎం సహాయ నిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిరుపేదలకు కొండంత సహాయం చేస్తుందన్నారు. పెద్ద రోగాలు వచ్చిన పేద ప్రజలు సీఎం సహాయ నిధి వస్తుందన్న నమ్మకంతో అప్పులు చేసి కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకుంటున్నారన్నారు. ఆపన్న హస్తం అందించడంలో కాంగ్రెస్‌ను మించిన పార్టీ మరోటి లేదన్నారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ చొరవతో సీఎం సహాయ నిధి డబ్బులు త్వరగా బాధితులకు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, శ్రీరాములు, ఏర్పుల కుమార్, శ్రవణ్, విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిటీ కళాశాలలో ముగిసిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్

**చార్మినార్,మార్చి 25 ప్రభాతవార్త :** ప్రభుత్వ సిటీ కళాశాలలో నిర్వహిస్తున్న హైదరాబాద్ జిల్లా స్థాయి వికసిత భారత్ యూత్ పార్లమెంట్ ఉత్స వాలు 2025 పోటీలు శనివారంతో ముగిసాయి. ఈ ఉత్స వాలలో జిల్లా స్థాయికి ఎంపికైన 150 మంది యువతీ యువకులు ఇక దేశం ఒక ఎలక్షన్ అన్న అంశంపై ప్రసంగించారు.సమావేశంలో ఉత్తమంగా మాట్లాడిన 10 మంది అభ్యర్దులను జ్యూరీ ఎంపిక చేసింది.పది మంది అభ్యర్దులు రాష్ట్ర స్థాయిలో జరగనున్న పోటీలలో పాల్గొననున్నారు.ఈ కార్యక్రమంలో యువ నాయకురాలు శ్రావ్యారెడ్డి,న్యాయవాది శ్రీ కాంత్,రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్.భాస్కర్,పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అధ్యాపకులు డాక్టర్. శంకర్ కుమార్‌లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాదన జిల్లా నెహ్రూ యువ కేంద్రం అధికారి ఖుష్బూ గుప్తా,డా.నాగరాజు,ఎన్.ఎన్.ఎస్.ప్రోగ్రామ్ అధికార్లు డాక్టర్ కృష్ణ చంద్రకీర్తి,డాక్టర్ తిరుపతి, డాక్టర్.సుదక్షణ,డాక్టర్.వి.శ్రీదేవి,డాక్టర్.రవీంద్రలు పాల్గొన్నారు.

## బిజెపి హయాంలోనే దేశం అన్ని రంగాలో అభివృద్ధి


బిజెపి రంగారెడ్డి జిల్లా రూరల్ నూతన అధ్యక్షులు పతంగి రాజు భూపాల్ గౌడ్ బిజెపి నాయకులు సన్మానిస్తున్న దృశ్యం

**మైలార్‌దేవ్‌పల్లి,మార్చి 22 ప్రభాతవార్త :**

బిజెపి రంగారెడ్డి జిల్లా రూరల్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పతంగి రాజు భూపాల్ గౌడ్ శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి తోకల శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి అందేలా శ్రీరాములుతో పాటు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌కు చెందిన పలువురు బిజెపి నాయకులు కలిసి శాలువ కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పటిష్టతతో పాటు పార్టీని విజయ పథంలో తీసు కెళ్లటానికి చర్చించటం జరిగిందని తెలిపారు.బిజెపి హయాంలోనే దేశం అన్ని రంగాలలోను పురోగతిని సాధించిందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు అడికె జనార్దన్,సీనియర్ బిజెపి నాయకులు రావుల భాస్కర్,నవారు మురళీ,బబ్లు,మనోహర్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.


మణికొండలో బీరప్ప, మల్లన్న స్వామి దేవాలయంలో జరిగిన యజ్ఞంలో పాల్గొన్న పుర ప్రముఖుల రామకృష్ణారెడ్డి, జైహింద్‌రావ్, శ్రీరాములు, ముత్యాలు తదితరుల దృశ్యం.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు : జంపనప్రతాప్



బోయిన్‌పల్లి ఇఫ్తార్ విందులో పాల్గొన్న జంపనప్రతాప్, బొల్లు కిషన్ తదితరులు

**కంటోన్మెంట్,మార్చి 22 ప్రభాతవార్త:** మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు అని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. రంజాన్ ఉపవాస దీక్షను పురస్కరించుకొని 1వ వార్డు కడక్‌పురాలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ వేడుకలను పురస్కరించుకొని నెల రోజుల పాటు కఠిన ఉపవాసాలు పాటిస్తారన్నారు. రంజాన్ మాసనం, హిందూ,ముస్లిం సమైక్యతకు నిదర్శనమని, మత సామరస్యానికి ప్రతీకా రంజాన్ అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్,బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ లక్ష్మీ నారాయణ రెడ్డి, ఎస్ఐ నాగేందర్ బాబు, శివశంకర్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, నాయకులు ఇబ్రహీం, జమీల్, హైదర్, అరుణ్ యాదవ్,ససదానంద్ పాల్గొన్నారు.

## భారీ వర్షానికి ఇండ్లను పరిశీలించిన తహసీల్దార్ బీమయ్య గౌడ్



అడ్డగుట్టలో బారీ వర్షానికి కూలిన ఇండ్లను పరిశీలిస్తున్న తహశీల్ధార్ బీమయ్య గౌడ్, లింగాని శ్రీనివాస్ తదితరులు

**అడ్డగుట్ట,మార్చి 22 ప్రభాతవార్త:** అడ్డగుట్టలో శుక్రవారం అర్ధరాత్రి కురిషిన బారీ వర్షానికి అడ్డగుట్టలో కొన్ని ఇండ్లు ధ్వంశమైయ్యావి. అడ్డగుట్టలో నివాసం ఉంటున్న సామ్యూల్ పోచమ్మ దంపతులు నివాసం ఉంటున్న ఇంటిలో బారీ వర్షానికి స్లాబ్ పై కప్పు కూలి కింద పడడంతో వారికి,వారి పిల్లలకు గాయాలైయ్యాయి. దీంతో వారిని చికిత్స నిమిత్తం గాంధీ అసుపత్రిలో చేర్పించారు. విషయం తెలుసుకున్న అడ్డగుట్ట కార్పోరేటర్ లింగాని శ్రీనివాస్, మారేడ్‌పల్లి తహశీల్ధార్ బీమయ్య గౌడ్‌లు పరిశీలించారు. నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం తరుపున సహాయ సహకాలు అందించాలని బిఆర్ఎస్ నేత లింగాని శ్రీనివాస్ రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్తయ్య గౌడ్, దేవయ్య, మల్లేశ్, రాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత ధ్యాన పిరమిడ్ కోసం స్థలాన్ని కేటాయించండి

### - మెడిటేషన్ మాస్టర్ కుంచపు రమా



హనుమంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసునతన్న రమా

**నిజాంపేట్, మార్చి 22, ప్రభాతవార్త**

శాశ్వత ధ్యానం పిరమిడ్ కోసం స్థలాన్ని కేటాయించాలని మెడిటేషన్ మాస్టర్ కుంచపు రమా కోరారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డిని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ స్టేట్ మహిళా ప్రెసిడెంట్ మెడిటేషన్ మాస్టర్ కుంచపు రమా కలిశారు. ఈ సందర్భంగా ఆమె కలెక్టర్‌కి అర్జీ పెట్టిన లెటర్‌ను హన్మంత్‌రెడ్డికి చూపించి, ధ్యానం చేయడం కోసం శాశ్వతమైన స్థలం కావాలని, కలెక్టర్‌తో మాట్లాడి శాశ్వత ధ్యానం పిరమిడ్ కట్టడం కోసం స్థలాన్ని ఇప్పించగలరని కోరారు. సానుకూలంగా స్పందించిన హనుమంత్ రెడ్డి అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే పిరమిడ్ కొరకు సంబంధించిన స్థలాన్ని తప్పకుండా ఇప్పిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ ప్రెసిడెంట్ లింగాల గంగాధర్, బీసీ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ పుల్లయ్య, మెడిటేషన్ మాస్టర్ రామారావు, కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు రజిత రెడ్డి, మేఘన, కనకదుర్గ పాల్గొన్నారు.

## కొలన్ శ్రీనివాస్ రెడ్డికి శ్రీరామనవమి ఉత్సవాలకు ఆహ్వానం



శ్రీనివాస్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న సభ్యులు

**నిజాంపేట్, మార్చి 22, ప్రభాతవార్త**

కౌసల్య కాలనీ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నిజాంపేట్ కెసిఆర్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డిలను కలిసారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 6వ తారీకు కౌసల్య కాలనీలో జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం జరిగింది. అనంతరం కౌసల్య కాలనీ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డిలను ఘనంగా శాలువాతో సత్కరించి, అహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్, వెంకట్ రెడ్డి, రంజిత్, నవీన్, చైతన్య, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడిన వారికి పార్టీలో గుర్తింపు

### -రాజ్‌భూపాల్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఉమామహేశ్వరి రెడ్డి



**అత్తాపూర్ మార్చి22, ప్రభాతవార్త :**

బిజెపి పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి అన్ని విధాలుగు గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర బిజెపి సినియర్ మహిళ నేత ఉమామహేశ్వరి రెడ్డి పేర్కొన్నారు.శనివారం రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షుడిగా నియమితులైన రాజ్‌భూపాల్ గౌడ్‌ను రాష్ట్ర సీనియర్ నాయకురాలు ఉమామహేశ్వరి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....బీజేపీ పార్టీ కోసం శ్రమించే వారికి ఎల్లప్పుడూ పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ కోసం తమ వంతు సేవలను అందించాలని సూచించారు.పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడిన రాజ్‌భూపాల్ గౌడ్‌ను అధిష్టానం జిల్లా అధ్యక్షుడిని చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మహిళ నేతలు దిపా,శ్రీలత,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం : సిపిఐ

**జగద్గిరిగుట్ట, మార్చి 22, ప్రభాతవార్త**

అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని సిపిఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్ పేర్కొన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తలపెట్టినటువంటి ఇంద్ర పార్క్ ధర్నాను జయప్రదం చేయడానికి ఏటియుసి నాయకత్వం వెళుతున్నారని ముందస్తు సమాచారంతో శనివారం ఉదయాన్నే జగద్గిరిగుట్ట పోలీసులు ఏఐటీయూసీ నాయకులను అరెస్ట్ చేయడం జరిగింది. అరెస్టయిన నాయకులను సిపిఐ నాయకత్వం పరామర్శించి ఈ అరెస్టులను ఖండించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చినటువంటి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలపై ఇచ్చిన జీవోను అమలు చేయాలని నేడు ఇంద్ర పార్క్ వద్ద అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. కార్మికులకు కనీస వేతనాలను ఇవ్వకుండా హైకోర్టు ఇచ్చిన తీర్పులను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలేదన్నారు. ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నా నాయకత్వాన్ని అరెస్టు చేయడం ప్రజా పాలన కాదని అన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన విధానాలనే ఈ ప్రభుత్వం అనుసరించడం తగదన్నారు. వెంటనే ప్రజల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, జిల్లా వ్యాప్తంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్ రావు, కోశాధికారి సాయిలు, సిపిఐ కార్యదర్శి సహదేవరెడ్డి ఉన్నారు. వారికి సంఘీభావంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు స్వామి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరసింహ రెడ్డి, యువజన సంఘం కార్యదర్శి వెంకటేష్, డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు రాములు, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, కార్యదర్శి భాస్కరాచారి, సిపిఐ మండల కోశాధికారి సదానంద్, స్థానిక నాయకులు ప్రభాకర్, జంబు, సాగర్, గిరి, సామిల్, ముసలయ్య పాల్గొన్నారు.




జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ముందు సిపిఐ నాయకులు

## ఉచిత నిర్బంధ విద్య హక్కును అమలు చేయాలి : సిఆర్‌పిఎఫ్



అడ్డగుట్టలో ర్యాలీ నిర్వహిస్తున్న సిఆర్‌పిఎఫ్ ప్రతినిధులు

**అడ్డగుట్ట,మార్చి 22 ప్రభాతవార్త:**

ఉచిత నిర్బంధ విద్యహక్కు చట్టమును అమలు చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలని సిఆర్‌పిఎఫ్ జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి నారాయణ, ఎంపి. పౌండేషన్ కో-ఆర్డినేటర్‌లు ఏవి.ఎం.స్వామిలు తెలిపారు. శనివారం అడ్డగుట్టలోని ఆజాద్ చంద్రశేఖర్ నగర్‌లో బాలలహక్కుల పరిరక్షణ వేధిక సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉచిత నిర్బంధ చట్ట హక్కును అమలు చేయాలని ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖ మంత్రిని నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నవీన్, ప్రతినిధులు కాంపల్లి శ్రీనివాస్, గోపి, కొమురయ్య, లక్ష్మి, బాలమణి, శీలా, పద్మ, సువర్ణ, భాగ్య, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

### యువత మాదకద్రవ్యాలకు బానిస కావద్దు: సిఐ శంకర్

**కంటోన్మెంట్,మార్చి 22 ప్రభాతవార్త:** మురికివాడల్లో నివాసం ఉంటున్న తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించేందుకు తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తుకారాంగేట్ ఎం.శంకర్ నాయక్ తెలిపారు. శుక్రవారం రాత్రి రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. యువకులు, ప్రణాంతకమైన డ్రగ్ , మాదకద్రవ్యాలను తీసుకోకూడదన్నారు. ఎవరైనా విక్రయిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఆన్‌లైన్ గేమ్స్‌కు యువత బానిస కాకూడదన్నారు. అత్యవసర సమయాల్లో 100 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు చిన్న వీరయ్య, రౌతు రాజయ్య, పూజారి జగన్నాధం, పంగ రాజయ్య, బత్తుల నారాయణ, మేకల చందర్, ప్రభాకర్, ఎస్.రాము, దమ్మయ్య, కోటేశ్వర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

### లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న కొలన్ హన్మంత్ రెడ్డి

**నిజాంపేట్, మార్చి 22, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన బాచుపల్లి, కొంపల్లి మున్సిపాలిటీ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, 132, 131, 128, 127 డివిజన్‌లకు చెందిన వెంకటేష్ గౌడ్, ఆవుల సత్తి రెడ్డి, అనిరుద్ లాల్, ఆవుల శోభ, శారదా, గోపాల రావు, ఊరడి రాములు, అన్నపూర్ణ, కులకర్ణి ప్రవీణకు రూ. 60,000 రుషి రాజ్‌కు రూ. 39,000 రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా మంజూరి చేయించిన మంజూరి పత్రాలను శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ వీరేందర్ రెడ్డి, బేకు శ్రీనివాస్, కందాడి సుదర్శన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, ప్రసన్న కుమార్, జెస్సి పాల్, రాజి రెడ్డి, టేకుల ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్, గోపాల్ రావు, కాయుమ్ పషా, తిరుపతి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహన జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలి



శాలివాహన చక్రవర్తికి నివాళులర్పిస్తున్న శాలివాహన ఉద్యోగుల సంక్షేమ సంఘం నేతలు

**ముషీరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** బహుజన వీరుడు శాలివాహన చక్రవర్తి జయంతి వర్ధంతి వేడుకలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని శాలివాహన ఉద్యోగుల సంక్షేమ సంఘం నగర అధ్యక్షులు వై.గౌరీపతిరావు విజ్ఞప్తి చేశారు. శనివారం శాలివాహన చక్రవర్తి జయంతిని పురస్కరించుకుని ట్యాంక్‌బండ్‌పై నున్న ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై గౌరీపతిరావు మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న కుమ్మరి సామాజిక వర్గాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు సుదర్శన్, ఆర్.మోహన్‌రావు, నాయకులు పి.రామ్మోహన్‌రావు, ప్రవీణ్ పాల్గొన్నారు.

## సీతారాములవారికి వస్త్రాలను సమర్పించడం సంతోషంగా భావిస్తున్నా

### -ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



దారాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**కంటోన్మెంట్, మార్చి 22 ప్రభాతవార్త:**

శ్రీ సీతారాములవారి కళ్యాణం సందర్భంగా ప్రతి సంవత్సరం వస్త్రాలను సమర్పించడం ఎంతో సంతోషాదాయకమని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను అఖిల భారత చేనేత కళా వైభవం సభ్యులు కలిశారు. వస్త్రాల తయారీ కోసం ఉపయోగించే ధారాలను శ్రీనివాస్ యాదవ్‌కు అందజేశారు. ఈ ధారాలకు సికింద్రాబాద్‌లోని గణేష్ టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భద్రాచలం తీసుకెళ్లనున్నట్లు వివరించారు. భద్రాచలం ఆలయ ఆవరణలో ఎంతో నిష్ఠతో ఈ నెల 25వ తేదీ నుండి రాముడు, సీత, లక్ష్మణుడు, ఆంజనేయులకు వస్త్రాలను మగ్గం పై నేయడం జరుగుతుందని వివరించారు. మగ్గంపై నేసిన పోచంపల్లి వస్త్రాలను ఏప్రిల్ 6వ తేదీన భద్రాచలంలో నిర్వహించే కళ్యాణంలో శ్రీ సీతారాములకు అలంకరిసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జయరాజ్, సభ్యులు రాపోలు గణేష్, సురేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లలో సమస్యలు పరిష్కరించాలి



కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న కార్పొరేటర్

**ముషీరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:**

గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి, డివిజన్‌లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని నల్లకుంట కార్పొరేటర్ అమృత విజ్ఞప్తి చేశారు. శనివారం వివిధ డివిజన్‌ల కార్పొరేటర్‌లతో జీహెచ్ఎంసీ కమీసనర్‌ను కలిసి ఆమె వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు వర్క్స్ పెండింగ్ ఉండటం, స్ట్రీట్‌లైట్లు సరిగా వెలగకపోవటం వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. త్వరితగతిన సమస్యలు పరిష్కరించి, ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు.

### ఫ్యాషన్ లైఫ్ యువతకు హాబీగా మారింది

**కంటోన్మెంట్, మార్చి 22 ప్రభాతవార్త:**

ఫ్యాషన్ లైఫ్ యువతకు హాబీగా మారిందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం బోయిన్‌పల్లిలోని గాయత్రి గార్డెన్ లో ఏర్పాటు చేసిన క్లాసీ క్లోసెట్ ఫ్యాషన్ ఎగ్జిబిషన్‌ను తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌లో వెరైటీ డ్రెస్సులు, జ్యూవెల్లరీ, హోం మేడ్ వంటకాలు, ఆర్గానిక్ కూరగాయలు, పండ్లతో కూడిన సుమారు 66 స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. స్టాల్స్ అన్నింటిని తలసాని శ్రీనివాస్ యాదవ్ తిరిగి పరిశీలించారు. స్టాల్స్ నిర్వాహకులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసిన నిహారిక, వినీషాలను తలసాని శ్రీనివాస్ యాదవ్ అభినందించారు. ఇలాంటి ఎగ్జిబిషన్‌ల ఏర్పాటుతో యువ వ్యాపారులను ప్రోత్సహించేందుకు మేలు చేస్తుందని చెప్పారు. ఈ ఎగ్జిబిషన్‌ను ఒక్కరోజు కాకుండా కనీసం మూడు రోజులు నిర్వహిస్తే ఉపయోగకరంగా ఉంటుందని నిర్వాహకులకు సూచించారు.

### కలుషిత నీటిని అరికట్టాలి : కార్పొరేటర్



పాదయాత్రలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్

**గన్‌ఫౌండ్రి,మార్చి 22ప్రభాతవార్త:** జాంబాగ్ డివిజన్ లోని పలు బస్తీలో మంచినీటి సరఫరాలో కలుషీత నీరు సరఫరా అవుతుందని స్థానిక ప్రజలు జలమండలి అధికారులకు,స్థానిక కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్‌కు ఫిర్యాదు చేశారు.శుక్రవారం ఆయన జలమండలి జిఎం షరీఫ్,డిజిఎం దిలీప్,మేనేజర్ కులశేఖర్‌లతో కలిసి పూసలబస్తీ,సిక్‌గల్లీ,మెడికల్‌గల్లీ,రామ్‌బక్ష్ వీధి తదితర బస్తీల్లో పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా మంచినీటి సరఫరాలో కలుషీత నీరు వస్తుందని స్థానిక ప్రజలు అధికారులకు,కార్పొరేటర్ దృష్టికితీసుకువెళ్లారు.వీలైనంత తొందరలో కలుషీత నీటి సమస్యలను పరిష్కరించేందుకుగాను కృషి చేస్తామని ప్రజలకు హామి ఇచ్చారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలి

**యూసుఫ్‌గూడ, మార్చి 22, ప్రభాతవార్త :**

ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ ఉపవాసాల నేపథ్యంలో రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని మజీద్ ఈ బిలాల్ సభ్యులు నిర్వహించిన ఇఫ్తార్ విందులో కార్పోరేటర్ సిఎన్‌రెడ్డి, చిన్న శ్రీశైలం యాదవ్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు చేస్తారని రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించు కోవాలన్నారు. ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అజీజ్ హుస్సేన్, మహ్మద్ ఇమ్రాన్, సోను, సర్వర్, షేయేబ్, అబ్రార్,నాయకులు ఎక్బాల్, మన్సూర్, మహ్మద్‌హైమద్, తదితరులు పాల్గొన్నారు.

**హౌసింగ్ సొసైటీ సమస్యల పరిష్కారానికి కృషి**

రహమత్ నగర్‌లోని హౌసింగ్ సోసైటీలో నెలకొన్న సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని డివిజన్ కార్పోరేటర్ సిఎన్ రెడ్డి అన్నారు. శనివారం కార్పోరేటర్ కార్యాలయంలో హౌసింగ్ సోసైటీ సభ్యులు కార్పోరేటర్‌ను కలిసి స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. అందుకు ఆయన సాను కూలంగా స్పందించి వాటి పరిష్కారానికి తగిన విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.



రహ్మత్‌నగర్‌లో మజీద్ ఈ బిలాల్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న కార్పోరేటర్ సిఎన్‌రెడ్డి.

# శాస్త్రీయ నృత్యాలకు కళాకారులకు అలంకరణ ముఖ్యం

**నాంపల్లి, మార్చి 22 ప్రభాతవార్త :** భారతీయ శాస్త్రీయ తదితర నృత్యరీతులు, ఆయా కళాకారులకు రూపాలంకరణ, కేశాలంకరణ ఎంతో ముఖ్యమైనవని తెలంగాణ రాష్ట్ర ఖజానా లెక్కలశాఖ ఉపసంచాలకురాలు జి.వసుంధర అన్నారు. శ్రీకృష్ణదేవరాయ తెలుగుభాషా నిలయంలో శనివారం ఉదయం నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో రెండురోజులపాటు నిర్వహిస్తున్న రూపసజ్జ రూపాలంకరణ శిక్షణా శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె ప్రముఖ నృత్యగురువులు నిష్టల సుధామాల, మధుమతి కులకర్ణి, సమితి అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, బి.సుదర్శన్, పిఆర్‌ఓ శర్మ, కన్నారావు తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. ఏదైనా నృత్యప్రదర్శన రక్తికట్టించాలంటే సరైన ఆహార్యం, అలంకరణలు చాలా అవసరమన్నారు. సంస్థ గత ఆరున్నర దశాబ్దాలుగా నృత్య సంగీత కళాకారులకు ఉపయుక్త కార్యక్రమాలు నిర్వహించడం శ్లాఘనీయమని, ఈ శిబిరంలో పాల్గొంటున్న యువకళాకారులందరూ భవిష్యత్తులో గొప్పగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శిక్షణనిస్తున్న నిష్ణాతుడు బొమ్మ సుదర్శన్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం సుదర్శన్ శిబిరంలో బోధించే ముఖ్యాంశాలను యువకళాకారులకు సవివరపరిచారు.




శిక్షణా శిబిరానికి హాజరైన యువకళాకారులతో వసుంధర, సుధామాల, విజయకుమార్, శర్మ తదితర అతిథులు

# రాజకీయంగా ఎదిగినప్పుడే ఏకులానికైనా గుర్తింపు

### -విశ్రాంత ఐపీఎస్ పూర్ణచందర్ రావు



శాలివాహన చిత్రపటానిని నివాళ్లు అర్పిస్తున్న పూర్ణచందర్‌రావు, సూర్యారావు, డా.రవిశంకర్, లక్ష్మీనారాయణ తదితరులు

**హైదరాబాద్, మార్చి 22,ప్రభాతవార్త:**

రాజకీయంగా ఎదిగినప్పుడే ఏకులానికైనా సమాజంలో గుర్తింపు వస్తుందని విశ్రాంత ఐపిఎస్ జె.పూర్ణచందర్‌రావు అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ కుమ్మర శాలివాహన ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డా.రవిశంకర్, ఉపాధ్యక్షులు సంగెం సూర్యారావుల ఆధ్వర్యంలో శాలివాహన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనికి పూర్ణచందర్ రావు ముఖ్యఅతిధిగా హాజరై శాలివాహన చక్రవర్తి వంశస్తులైన కుమ్మరులు రాజకీయంగా ఎదగాలని అప్పుడే తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. రాష్ట్రంలో సరిగ్గాలక్ష మంది లేని వెలమలు 13మంది ఎమ్మెల్యేలుగా ఉంటే దాదాపు 40 లక్షలు ఉన్న కుమ్మరులల్లో ఒక్కరూ ఎన్నిక కాకపోవడం శోచనీయమన్నారు. కుమ్మరులు రాజకీయంగా ముందుకువ వెళ్లే సమయంలో ఇతర బిసికులాలను కులుపుకుని రాజకీయంగా చైతన్యం పొందాలని సూచించారు. డా.రవిశంకర్,సంగెం సూర్యారావులు మాట్లాడుతూ కుమ్మరులకు జరగుతున్న అన్యాయాలపై త్వరలో లక్ష మందితో కుమ్మరుల మహా సభ జరుపనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మి నారాయణ, కోశాధికారి నిమ్మలూరు శ్రీనివాసరావు,గౌరవాధ్యక్షులు కే దశరథరావు, నాయకులు నగేష్, సత్యనారాయణ, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఐ వైపు దేశం పరుగులు తీస్తోంది

### - తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.బాలకృష్ణారెడ్డి



ఉన్నత విద్యాలో ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర అంశంపై రెండు రోజులు జాతీయ సదస్సును ప్రారంభిస్తున్న తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి

**చిక్కడపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:** ప్రపంచ మొత్తం నేడు ఆర్టిఫిషియల్ ఇంటలెజెన్స్(ఎఐ) వైపు పరుగులు తీస్తోందని, విద్యావ్యవస్థలో ఏఐ పాత్ర కీలకంగా మారబోతోందని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 'ఉన్నత విద్యాలో ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర' అంశంపై రెండు రోజులు జాతీయ సదస్సు ను డాక్టర్ బాలకృష్ణారెడ్డి ప్రారంభించి ప్రసంగించారు. ఉన్నత విద్య రంగంలో ఏ.ఎల్ పాత్ర కీలకమైనదన్నారు. డిజిటలైజేషన్ కోవైడెల్ దేశంలో న్యూ ఎమర్జెన్ ఎమర్జింగ్ టెక్నాలజీ ప్రాధాన్యత సంతరించుకుందని, ప్రస్తుతం ఎపి20 20 కి అమూల్యమైనదిగా సూచించారు. కళాశాల సెక్రెటరీ గడ్డం వినోద్ గారు మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థులు తగు సూచనలు చేస్తూ కళాశాల ప్రాశస్త్యాన్ని వివరించారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ సరోజ వివేక్ గారు ఇన్నోవేషన్ టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ గురించి పరిశోధనలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. పంజాబ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ అమన్ దీప్ కౌర్ 'ఉన్నత విద్య-అవకాశాలు-సవాళ్ళు' అంశం పై భోధన అందించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మట్టా శేఖర్ మాట్లాడుతూ నేషనల్ సెమినార్ కు 137 మంది అభ్యార్థులు రిజిస్టర్ చేసుకున్నారని 97 మంది ఆఫ్లైన్లో 40 మంది ఆన్లైన్లో మేడ్ ద్వారా ప్రజెంటేషన్ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఫ్యాకల్టీ అండ్ స్టూడెట్స్ కి సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్, ప్రిన్సిపాల్ , కో కన్వీనర్ రూప, వైస్ ప్రిన్సిపాల్స్, హెచ్ఓడిలు, వివిధ శాఖల ఫ్యాకల్టీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయ వర్సీటీలో వాటర్ షెడ్ ప్రాజెక్టులపై జాతీయ సదస్సు

**అత్తాపూర్ మార్చి22,ప్రభాతవార్త :**

ప్రపంచ జల దినోత్సవం సందర్భం గా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం,డాక్టర్ ఎం.చెన్నారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సంయుక్తం గా నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు శనివారం రాజేంద్రనగర్ లోని విస్తరణ విద్యా సంస్థ లో ప్రారంభం అయింది.ఈ సదస్సు ని ఉద్దేశించి ఎన్ డీ ఎం ఏ మాజీ వైస్ చైర్మన్,డాక్టర్ ఎం. చెన్నారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి మర్రి శశిధర్ రెడ్డి కీలకోపన్యాసం చేసారు.రానున్న రోజుల్లో నీటి భద్రత కి వాటర్ షెడ్ విధాన సక్రమ నిర్వహణే పరిష్కారమని ఆయన అన్నారు.జల నిపుణుడు స్వర్గీయ టి.హనుమంత రావు ప్రవేశ పెట్టిన చతుర్విధ జల ప్రక్రియ అత్యుత్తమైనదని ఆయన అన్నారు.ఈ ప్రక్రియ ని 2001 సంవత్సరం లో జహీరాబాద్ సమీపం లోని గొట్టిగారిపల్లి లో విజయవంతం గా అమలు చేసారని తెలిపారు.ఎకరానికి 5 వేల రూపాయలు ఖర్చు పెట్టి మూడు పంటలకి నీరు అందించగలిగారని..ఈ ప్రక్రియ ఇప్పటికీ విజయవంతం గా నడుస్తోందని శశిధర్ రెడ్డి తెలిపారు.వాటర్ షెడ్ కార్యక్రమం అమలు లో క్షేత్ర స్థాయి సవాళ్ళు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని పీ జే టీ ఏ యూ పరిశోధనా సంచాలకులు డాక్టర్ ఎం.బలరాం సూచించారు.రైతులని పూర్తి గా భాగస్వాములని చేసి వారికి నిరంతరం సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు.నీటి సమర్ధ వినియోగంలో వాటర్ షెడ్ ల ది కీలక పాత్ర అని విశ్వవిద్యాలయం అగ్రికల్చర్ ఇంజినీరింగ్ డీన్ కేవీ రమణారావు అన్నారు.ఈ పథకం వల్ల సహజవనరుల పరిరక్షణ సాధ్యం అవుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు.నీటి సవాళ్ళని ఎదురుకోవడానికి సమష్టి గా పరిష్కారాలు కనుగొనాలని ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ కె.పురుషోత్తం రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమం లో విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ నేచురల్ రిసోర్స్ అండ్ ఎన్విరాన్ మెంట్ సంచాలకులు డాక్టర్ కేపీ వాణి,వివిధ రాష్ట్రాలు,సంస్థల నుంచి వచ్చిన ప్రతినిధులు,గొట్టిగారి పల్లి గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఎసిపి శ్రీనివాస్‌ను కలిసిన మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ

**అత్తాపూర్ మార్చి22, ప్రభాతవార్త :**




రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న ఆరంఘర్ చౌరస్తాలో నిర్వహించే డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి ,డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 అంబేద్కర్ చౌరస్తా రాజేం ద్రనగర్ లో మహనీయుల జయంతుల కార్యక్రమాల నిర్వహణకు సంబంధిం చిన ఏర్పాట్లపై శనివారం రాజేంద్రనగర్ ఎసిపి శ్రీనివాస్‌ను జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు.అలాగే ట్రాఫిక్ సి.ఐ రాజేందర్ గౌడ్‌ను కూడా కలిశారు.రాష్ట్ర స్థాయిలో ముఖ్య నాయకులు వస్తారు కాబట్టి ట్రాఫిక్ ని నియంత్రించాలి అని కోరారు.దానికి ఆయన సాను కూలంగా స్పందించారు.ఎసిపి కలిసిన వారిలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు శ్రీ ఎడ్లకాడి సూర్యం,పోయిల జీవన్ దాస్,దాసరి రమేష్ , మంగళారం శ్రీనివాస్ , మాజీ అధ్యక్షుడు పంభాల రాజు ,కూచూరి నర్సింగ్ రావు ,ఎడ్లకాడి చంద్ర శేకర్ గారు తదితరులు ఉన్నారు.

## మహ్మద్‌గూడ నాలాను పరిశీలించిన కార్పొరేటర్

**సికింద్రాబాద్, మార్చి 22 ప్రభాతవార్త:**

మహ్మద్‌గూడలోని నాలాను కార్పొరేటర్ డాక్టర్ సామలహేమ శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు. శుక్రవారం రాత్రి కురిసి న అకాల వర్షానికి నాలా పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఇబ్బంది కలిగిందా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆమె నాలాలలో ఎలాంటి చెత్త వేయొద్దని విజ్ఞప్తి చేశారు చెత్త వేయడం ద్వారా నాలాలలో కురుకపోయి వర్షాలు కురుస్తున్నప్పుడు మురుగు నీరు వెళ్ళక పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇండ్లకు రివర్స్ వస్తున్నాయని, ప్రజలే ఇబ్బంది పడతారని అన్నారు. చెత్త రోడ్డుపైన, నాలాలలో కాకుండా ఇంటికి వచ్చే చెత్త సేకరించే వారికి ఇవ్వాలని కోరారు. బయ ట చెత్త వేసే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## శ్రీవిద్యాధరి సన్నిధిలో... వైభవంగా మూలానక్షత్ర విశేషపూజలు



విశేష అలంకరణలో శ్రీవిద్యాసరస్వతి అమ్మవారు

**వర్గల్, మార్చి 22, ప్రభాతవార్త:**
ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాసరస్వతి క్షేత్రంలో శనివారం మూల నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈసందర్భంగా అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, లక్షపుష్పార్చన, చండీహోమం, ప్రత్యేకపూజలు, అలంకరణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మూల నక్షత్ర మహోత్సవానికి వేదపండితుల మంత్రోచ్చారణలమధ్య ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీయాయవరం చంద్రశేఖరశర్మసిద్ధాంతి అంకురార్పణచేశారు. ఆలయ సముదాయం అమ్మవారి నామస్మరణతో మార్మోగగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మూలామహోత్సవంసందర్భంగా విశేషసంఖ్యలో తరలివచ్చిన భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలతోపాటు మహాప్రసాదం అందజేశారు.

## కొల్చారంలో శివాలయ వార్షికోత్సవం



ఫోటో10: భక్తులకు దర్శనమిస్తున్న స్వామివారు

**కొల్చారం, మార్చి 22, ప్రభాతవార్త:**
ఈనెల 25వతేదీ మంగళవారం మండలకేంద్రమైన కొల్చారంలోని శివాలయవార్షికోత్సవం సందర్భంగా శ్రీశ్రీశ్రీ మాధవానందస్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో పూజాకార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. ఆలయ అభివృద్ధికమిటీసభ్యులు, భజనమండలిసభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 108లీటర్ల ఆవుపాలతో శివుడికి అభిషేకం, లక్షతమలపాకులతో ఆంజనేయస్వామిపూజ, 1000మినపవడలతో ఆంజనేయస్వామికి నివేదన చేయడం జరుగుతుందని వివరించారు. పైకార్యక్రమాలు ముగిసిన అనంతరం అన్నదానప్రసాద వితరణకార్యక్రమం ఉంటుందన్నారు. ఈమహత్కార్యంలో భక్తులు,ప్రజలు పాల్గొని అభిషేకం, తమలపాకులతో అర్చనలు జరుగుతాయని తెలిపారు.

## భారీవర్షానికి షాపులు ధ్వంసం

**-సంఘటనాస్థలాన్ని పరిశీలించిన మండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మల్లేశం**



బాధితులతోమాట్లాడుతున్న మండలకాంగ్రెస్‌పార్టీఅధ్యక్షులు మల్లేశంగౌడ్

**కొల్చారం, మార్చి 22, ప్రభాతవార్త:**
శుక్రవారంరాత్రి ఈదురుగాలులుతోకూడిన భారీవర్షానికి కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి చౌరస్తాసమీపంలోగల టీజంక్షన్‌వద్ద చాలా షాపులు తాత్కాలిక రేకులషెడ్లు ధ్వంసమయ్యాయి. స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ సంఘటనాస్థలానికి చేరుకొని నష్టాన్ని లిఖితపూర్వకంగా నమోదుచేశారు. బాధితులజాబితాను తయారుచేసి ప్రభుత్వానికి పంపుతామని హామీ ఇచ్చారు. కొల్చారంమండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్, అప్పాజీపల్లి మాజీసర్పంచ్ గజినీవెంకటగౌడ్‌లు పాల్గొని సంఘటనాస్థలానికిచేరుకొనగా, బాధితులు హర్షితహోటల్ యజమాని రాజుతో తీవ్ర విచారంవ్యక్తంచేశారు. ఈదురుగాలులతో భారీవర్షానికినష్టపోయిన హోటల్ యజమానులు, వ్యాపారస్తులపేర్లు నమోదు చేసుకొని జిల్లా కలెక్టర్‌కు నివేదికపంపుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## మహిళల రక్షణ చట్టాలపై అవగాహన

**-ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్**



విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ విజయ్‌కుమార్

**ములుగు, మార్చి 22, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన ములుగులోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, ఈవిటీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర వాటిపై శనివారం ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సోషల్‌మీడియా వల్ల కలిగే నష్టాలను తెలుసుకోవాలని, గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు బానిస కావద్దని, వాటి జోలికి పోవద్దని సూచించారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పుష్పలత, ఉపాధ్యాయులు, గజ్వేల్ షీటీమ్ బృందం ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బివిఆర్ఐటిని సందర్శించిన న్యూ బ్రున్స్విక్ ప్రొఫెసర్స్

**నర్సాపూర్, మార్చి 22, ప్రభాతవార్త:**
నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలను శనివారం కెనడాదేశంలోని పురాతన న్యూ బ్రున్స్విక్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్‌లు సందర్శించారు. న్యూ బ్రున్స్విక్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు ఐనా, ప్రొఫెసర్ జాన్ ఎ.కెర్స్వా, రోండాబోర్క్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్లు ఐనా ప్రొఫెసర్ జాన్ ఎ కెర్స్వా, రోండా బోర్క్‌లు బివిఆర్ఏటి విద్యార్థులతో ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించి కెనడాదేశ విశ్వవిద్యాలయం గురించి విలువైన సమాచారాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ న్యూ బ్రున్స్విక్ విశ్వవిద్యాలయం మొట్టమొదటగా ఇంగ్లీష్‌భాషలో విద్యనుబోధించి ఇంజనీరింగ్ విద్యను అందించిన మొదటికళాశాలగా గుర్తింపుపొందిందన్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ప్రొఫెసర్లు ఐనా ప్రొఫెసర్ జాన్ ఎ కెర్స్వా, రోండా బోర్క్‌లు సమాధానం ఇచ్చారు. ఈకార్యక్రమంలో బివిఆర్ఐటి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్‌దుబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, ఇండస్ట్రీ రిలేషన్స్ డైరెక్టర్ పారుచూరి సతీష్‌చంద్ర, మేనేజర్ బాపిరాజు, హయ్యర్ ఎడ్యుకేషనల్ కౌన్సిల్ కోఆర్డినేటర్ ప్రణీత, బీన్స్ వివిధ విభాగాధిపతులు, అధ్యాపకబృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# నీళ్లకోసం కెసిఆర్ ఫాంహౌజ్‌కు పాదయాత్ర

**-కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రైతులకు కష్టాలు**
**-రామగుండం-ఎర్రవల్లి 180 కిలోమీటర్ల పాదయాత్ర**
**-గణేష్‌పల్లిలో ఘనస్వాగతం పలికిన బిఆర్ఎస్ నేతలు**




పాదయాత్రలో మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**మర్కుక్, మార్చి 22, ప్రభాతవార్త:**
నాడు నీళ్లు, నియామకాలు, నిధులు, ప్రత్యేక రాష్ట్రం కోసం పాదయాత్రలు, ఉద్యమాలు చేపడితే నేడు కాంగ్రెస్‌ప్రభుత్వంహయాంలో నీళ్లకోసం పాదయాత్రలు చేపట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని రామగుండం మాజీఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారు. గతశనివారం గోదావరి కన్నీటిగోసపేరుతో మాజీఎమ్మెల్యే చందర్ ప్రారంభించిన పాదయాత్ర ఉమ్మడి కరీంనగర్ జిల్లా మీదుగా ఉమ్మడి మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని మర్కుక్ మండలం గణేష్‌పల్లికి శనివారం చేరుకోగా మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా స్వాగతం తెలిపి శాలువాతో సత్కరించారు. అలాగే పాదయాత్రలో పాల్గొన్న కార్యకర్తలకు పండ్లు, మజ్జిగ అందజేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ ఎండిన గోదారితల్లి కన్నీటిగోసను, కాళేశ్వరం నీళ్లు అందక పంటలు ఎండిన రైతన్నల గుండెకోతలను సభ్యసమాజానికి తెలిపేందుకు రామగుండం నుండి మాజీ సిఎం కెసిఆర్ ఫాంహౌజ్‌వరకు సుమారు 180కిలోమీటర్ల మహాపాదయాత్ర వారంరోజులపాటు కొనసాగిందని తెలిపారు. రైతులసమస్యలను తెలుసుకుంటూ పంటలను పరిశీలిస్తూ ఈపాదయాత్ర కొనసాగిందని పేర్కొన్నారు. ముగింపుసభ కెసిఆర్ అధ్యక్షతన ఫాంహౌజ్‌లో నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి పాండుగౌడ్, మాజీ జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, మాజీవైస్‌ఎంపిపి బాల్‌రెడ్డి, పిఎసిఎస్‌వైస్‌చైర్మన్ బాలరాజు,బిఆర్ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య, మాజీఎంపిటిసిలఫోరం మండలాధ్యక్షుడు కృష్ణ యాదవ్, మాజీప్రజాప్రతినిధులు మంజులశ్రీరాములు, మాధవిరాజిరెడ్డి, నరేందర్, బాబు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**-సిఐటియు మెదక్ జిల్లా కోశాధికారి కడారి నర్సమ్మ**




నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు

**మెదక్ మున్సిపాలిటీ, మార్చి 22, ప్రభాతవార్త:**
అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిఐటియు మెదక్ జిల్లా కోశాధికారి కడారి నర్సమ్మ అన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ చౌరస్తావద్ద అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా నర్సమ్మ మాట్లాడుతూ అసంఘటితరంగ కార్మికులకు కనీసవేతనం పెంచాలని, ఈఎస్ఐ, పిఎఫ్, పెన్షన్, సామాజికభద్రత సౌకర్యాలు కల్పించాలని, హెల్పర్ బోర్డుకు నిధులు కేటాయించి కార్మికుల కోసమే ఖర్చు చేయాలని, లేబర్ కార్డులను బోర్డ్ స్వయంగా రెన్యువల్ చేయాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ (ఇందిరా పార్క్) రాష్ట్ర కమిటీ పిలుపులోభాగంగాకార్యక్రమానికివెళ్తున్న సిఐటియు నాయకులను ముందస్తుగానే ఎక్కడికక్కడ అరెస్టు చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఒకవైపు ధర్నాచేసుకోవడానికి అనుమతులు ఇస్తూనే, మరో వైపు పోలీసులు సిఐటియు నాయకులను, కార్యకర్తలను మహాధర్నాకు వెళ్లకుండా ఎక్కడికక్కడ అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. మహాలక్ష్మీపథకం ద్వారా ఆటో కార్మికులు నష్టపోతున్నారని, ఆటో కార్మికులకు రూ.12000 ఇస్తామని, హమాలీ కార్మికులకు హెల్త్ కార్డులు ఇస్తామని, మేము పాలకులం కాదు, సేవకులం అనిచెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా ఉద్యమాలను రాష్ట్రప్రభుత్వం అణచివేస్తుందన్నారు. ఎన్నికలలో ఇచ్చినహామీలను అమలుచేయకుండా విస్మరిస్తుందన్నారు. కావున అరెస్ట్ చేసిన సిఐటియు నాయకులను వెంటనే విడుదలచేయాలని, అసంఘటితరంగ కార్మికులసమస్యలు పరిష్కరించాలని ఆమె ఈసందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులను పట్టించుకోని ప్రభుత్వాలు ఎక్కువ రోజులు అధికారంలో నిలబడలేవని ఆమె ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిఐటియు మెదక్‌టౌన్‌నాయకులు సంతోష్, అజయ్, నర్సింలు, సాయిలు, గట్టయ్య, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చిరువ్యాపారులను ఆదుకోవాలి

**-నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి**

**కొల్చారం, మార్చి 22 ప్రభాతవార్త:**
ఈదురుగాలులు, అకాలవర్షంతోనష్టపోయిన చిరువ్యాపారులను ఆదుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి డిమాండ్‌చేశారు. శుక్రవారంసాయంత్రం కురిసిన భారీవర్షానికి పోతంశెట్టిపల్లి శివారులోని టీజంక్షన్‌వద్ద ఉన్న వ్యాపార సముదాయాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి శనివారం సాయంత్రం టీజంక్షన్‌వద్ద నష్టపోయినవారి వ్యాపార సముదాయాలను పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌తో ఫోన్‌లో మాట్లాడి డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌కింద బాధితులను ఆదుకోవాలని కోరారు. అలాగే రాజీవ్ యువ వికాసంలో బాధితులకు అవకాశం కల్పించాలని అన్నారు. విద్యుత్‌స్తంభం కాళ్లపై పడడంతో ఒక కాలు కోల్పోయిన వెంకటాపూర్ గ్రామానికిచెందిన రాములు కుటుంబాన్ని ఆదుకోవాలని, చికిత్సకు ప్రభుత్వం సహకరించాలని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో కొల్చారం తహసీల్దార్ గఫార్‌మియా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, ఎంపివో కృష్ణవేణి, బిఆర్ఎస్‌పార్టీ మండలాధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్‌గుప్తా, మాజీసర్పంచి కొమ్ముల యాదాగౌడ్, సూరెగారి నరేందర్‌రెడ్డి, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు రాజాగౌడ్, సిద్ధిరాములు, ముత్యంగారి సంతోష్ కుమార్, మాజీసర్పంచి విష్ణువర్ధన్‌రెడ్డి, సోమ నర్సింలు,ఆంజనేయులు,ఆర్ఆర్‌రెస్టారెంట్ యజమాని రాజు, చలం యాదగిరి, నింగొల్ల చిన్నయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులున్నారు.

## ఉపాధికూలీల సమస్యలను పరిష్కరించాలి



ఫోటోరైటప్/4,వినతిపత్రం అందిస్తున్న కార్మిక సంఘం నాయకులు

**చేర్యాల, మార్చి 22, ప్రభాతవార్త:**
ఉపాధిహామీకూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకటమావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఎంపిడీవో కార్యాలయంముందు వ్యవసాయకార్మికసంఘం మండలటౌన్‌కమిటీల ఆధ్వర్యంలో ధర్నానిర్వహించి ఎంపిడీవో కార్యాలయ అధికారికి వినతిపత్రం అందించారు. ఉపాధిహామికూలీలసమస్యలు పరిష్కరించి వెంటనే బకాయివేతనాలు చెల్లించాలన్నారు. ఇండ్లు,రేషన్‌కార్డులు,పెన్షన్లు లేని నిరుపేద ఉపాధికూలీలకుటుంబాలకు రూ.12వేల చొప్పున ఆత్మీయ భరోసా మంజూరుచేయాలని డిమాండ్‌చేశారు.కార్యక్రమంలో గొర్రె శ్రీనివాస్, బోయిని మల్లేశం,గుండ్ర రవీందర్,ఎల్లయ్య,జీడాల చంద్రయ్య,పొన్నమైన సిద్దులు,సురేష్,నర్సింహులు,భీమ సీను,సత్తయ్య,గర్నపల్లి చంద్రం,బాలమణి,ధోనికల కనకవ్వ,కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి

**-జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ నాగభూషణం**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, మార్చి 22, ప్రభాతవార్త:**
సంగారెడ్డి:సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న నాయీబ్రాహ్మణుల విద్యుత్ బిల్లు సమస్యల పరిష్కారం కోసం జిల్లా విద్యుత్ అధికారి శ్రీనాథ్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు జిల్లాఅధ్యక్షుడు మామిళ్ళ నాగభూషణం పేర్కొన్నారు. శనివారం సంగారెడ్డిజిల్లాకేంద్రంలోని విద్యుత్‌కార్యాలయంలో ఆయన విలేకరులతోమాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం నాయీబ్రాహ్మణులకు మేలు చేసేందుకు హెయిర్ సెలూన్లకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు. కానీ విద్యుత్‌బిల్లులుమాత్రం వేలల్లో వస్తున్నాయని ఆవేదనవ్యక్తంచేశారు.కార్యక్రమంలో జిల్లాఉపాధ్యక్షులు మురళీకృష్ణ, కోశాధికారి సత్యం, సంగారెడ్డిపట్టణ వర్కింగ్‌ప్రెసిడెంట్ సాయినాథ్, సంగారెడ్డి డివిజన్ అధ్యక్షులు చేర్యాల ఆంజనేయులు, ప్రచారకార్యదర్శి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ ఖేడ్ ఎస్ఐగా విద్యాచరణ్‌రెడ్డి

**నారాయణఖేడ్, మార్చి 22, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ ఎస్ఐగా విద్యచరణ్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. సంగారెడ్డి జిల్లాకేంద్రంలో బిఆర్‌లో ఎస్ఐగా విద్యాచరణ్‌రెడ్డి ఇదివరకు బాధ్యతలు నిర్వహించారు. ఇదివరకు నారాయణఖేడ్‌లో ఎస్ఐగా పనిచేసిన శ్రీశైలం సంగారెడ్డి బిఆర్‌కు బదిలీ చేశారు. జిల్లా ఎస్పీ పంకజ్ పరితోష్ విద్యాచరణ్‌రెడ్డికి నారాయణఖేడ్ ఎస్ఐగా ఆర్డర్ ఇచ్చారు.

## ఎమ్మెల్సీ కవితకు ఘనస్వాగతం



22జీజేఎల్6: ఎమ్మెల్సీ కవితను శాలువాతో సత్కరిస్తున్న జుబేర్‌పాషా

**ములుగు, మార్చి 22, ప్రభాతవార్త:**
కొమురవెల్లి మల్లన్న దర్శనానికి వెళ్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు శనివారం ములుగుమండలం వంటిమామిడి రాజీవ్‌రహదారిపై మండల బిఆర్ఎస్ నాయకులు జుబేర్‌పాషా, కొమ్ము నవీన్,బాపిరెడ్డి,బాలకృష్ణ,నగేష్, మహేష్ యాదవ్‌తోపాటు పలువురునాయకులు,మహిళలు శాలువాలు, పూలమాలలతో సత్కరించి ఆమెకు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ కవిత అక్కడ ఉన్న కార్యకర్తలను కలిసి జైతెలంగాణ అంటూ అభివాదం చేశారు. అనంతరం కొమురవెల్లికి వెళ్ళిపోయారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## రెండుకోట్లతో గురుకుల కళాశాలలో అభివృద్ధిపనులు

**హత్నూర, మార్చి 22, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన హత్నూరలోని సాంఘికసంక్షేమ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల జూనియర్ కళాశాలలో అభివృద్ధి పనులు చేపట్టడానికి రెండుకోట్ల రూపాయలు మంజూరుచేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖకు జిల్లా కలెక్టర్ వల్లూరిక్రాంతికి అంబేద్కర్‌కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. మధుసూదన్ కృతజ్ఞతలుతెలిపారు.శనివారం కళాశాలలోఏర్పాటుచేసిన విలేకరులసమావేశంలో ఆయనమాట్లాడుతూ గతడిసెంబర్‌నెల 14న కళాశాల ఆవరణలో జరిగిన కామన్ డైట్ మెనూ ఆవిష్కరించడానికి జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్ క్రాంతివల్లూరు హాజరయ్యారని, అప్పుడు కళాశాలలోనిసమస్యలను వారిదృష్టికి తీసుకెళ్లగా దీనినిపరిశీలించినవారు రెండుకోట్ల రూపాయలు మంజూరుచేశారనన్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్‌తోపాటు బోధనాసిబ్బంది సత్యం, మహేందర్‌రెడ్డి, సాయిలు, యాదగిరి పాల్గొన్నారు.

## పరీక్షాకేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు

**నారాయణఖేడ్, మార్చి 22, ప్రభాతవార్త:**
రెండోరోజు పదవతరగతిపరీక్షలు ప్రశాంతంగాకొనసాగాయి. పరీక్షాకేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయసంఘటనలు జరగకుండా ఎస్ఐలు శ్రీశైలం, మొగులయ్యలు సిబ్బందితోకలిసి భారీబందోబస్తు ఏర్పాటుచేశారు. ఎవరూ గుమిగూడకుండా పోలీసులు ఎప్పటికప్పుడు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. పరీక్షాకేంద్రాలచుట్టుపక్కల జిరాక్స్ సెంటర్లు మూసివేయించారు. పరీక్షలు ప్రశాంతంగాజరిగేలా అందరూసహకరించాలని పోలీసులు సూచించారు.

## విద్యార్థులు చదువులో రాణించాలి

**-ఎమ్మెల్యే సతీమణి అనుపమరెడ్డి**




ఫోటో11: విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల దృశ్యం

**నారాయణఖేడ్, మార్చి 22, ప్రభాతవార్త:**
విద్యార్థులు చదువులో బాగా రాణించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డిసతీమణి అనుపమరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంకుర్ స్కూల్‌లో ఏర్పాటుచేసిన వార్షికోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పిల్లలు ఎదుగుదలకు అన్యువల్ డే ఒదిక్కూచిలా పనిచేయాలని, పిల్లల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీయడంలో గొప్పవేదిక అయినందుకు పిల్లలు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గర్వపడేరోజు ఇదే అన్నారు. అనంతరం కరస్పాండెంట్ రామచందర్ మాట్లాడుతూ అంకుర్‌గ్రూప్‌ఆఫ్‌స్కూల్స్‌లో పిల్లలను ఆల్‌రౌండర్‌లుగా డెవలప్‌మెంట్ చేయడానికి యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్‌తోపాటు, సాంస్కృతిక కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో చిన్నారుల తెలంగాణ ఫోక్‌సాంగ్స్, లవకుశ రామాయణగాథ, శివతాండవం, అమ్మవారినృత్యం తదితరకార్యక్రమాలు అలరించాయి. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ సుస్మిత, ట్రస్మా నారాయణ ఖేడ్ ప్రైవేట్‌స్కూల్ యూనియన్ అధ్యక్షులు కమ్మరి ప్రకాష్, ట్రెజరర్ ప్రభాకర్, ఓంప్రకాష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యుత్‌సరఫరా పునరుద్ధరణకు చర్యలు

**-విద్యుత్ ఎస్ఈ బాలస్వామి**



ఫోటో19: మాట్లాడుతున్న విద్యుత్ ఎస్ఈ బాలస్వామి

**కొల్చారం, మార్చి 22, ప్రభాతవార్త:**
శుక్రవారంరాత్రి ఈదురుగాలులతో భారీవర్షంకురవడంతో మండలంలోని అప్పాజీపలి, పోతం శెట్టిపల్లి చౌరస్తా సమీపంలోని టీజంక్షన్ వద్ద ఉన్న సముదాయాలకు కరెంటుసరఫరా నిలిచిపోవడంతో విద్యుత్ అధికారులు ఎస్సీ బాలస్వామి పర్యవేక్షణలో మెదక్ డిఈ భాష ఏడి రమణారెడ్డిల ఆధ్వర్యంలో విస్తృతంగా విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా వారిని స్థానికనాయకులు కలిసి సహకరిస్తామని హామీ ఇచ్చారు. త్వరితగతిన పనులుపూర్తిచేసి తొందరగా ఏడుపాయల దేవస్థానానికి, టీజంక్షన్‌కు, విద్యుత్ స్తంభించిన అన్ని ఊర్లకు విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశంగౌడ్, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములు, నాగయ్య,నాని, గడ్డమీద మహేష్, మలికే ప్రవీణ్‌కుమార్, నర్సింలు, బిజెపి నాయకులు నాగరాజుగౌడ్, కాంట్రాక్టర్ సాయిబాబాగౌడ్, సంగమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులు ఆర్థికంగా ఎదగాలి

**-బిఆర్ఎస్ నాయకులు రవీందర్‌నాయక్**



ఫోటో15: మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు రవీందర్ నాయక్

**నారాయణఖేడ్, మార్చి 22, ప్రభాతవార్త:**
ఆడపడుచులు ఆర్థికంగా ఎదగాలని బిఆర్ఎస్ నాయకులు రవీందర్ నాయక్ అన్నారు. శనివారం మంగల్‌పేటలోని బంజారా భవన్‌లో స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణకేంద్రం వారిఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళలకు వ్యాపారసంబంధిత శిక్షణకార్యక్రామానికి మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి సహకారంతో శిక్షణసామాగ్రిని అందజేశారు. ఈసందర్భంగా మాజీ జెడ్పిటిసి రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బాగుపడితేనే కుటుంబాలు బాగుపడతాయని, బంజారాల అభివృద్ధికై ఎన్నో కార్యక్రమాలు మన మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి నిర్వహిస్తున్నారని, బంజారాభవన్‌ను నిర్మించారని, వెంకటాపూర్‌చౌరస్తాలో 20గుంటల భూమిని సంత్‌శ్రీ రామ్‌రావుమహారాజ్ స్మృతివనానికి కేటాయించారని అన్నారు. ఇప్పుడు ఈబంజారాభవన్ ఇలా ఉపయోగపడడం చాలా సంతోషంగా ఉందన్నారు. నూతన తాండాలను గ్రామ పంచాయతీలగా ఏర్పాటుచేసి తారురోడ్లు నిర్మించారని, కమ్యూనిటీభవనాలు నిర్మించారని తెలియజేశారు. మహిళలు ఈసందర్భంగా రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్‌కు, వారితోపాటు వచ్చిన నాయకులను సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు సంస్థడైరెక్టర్ వంగ రాజేంద్రప్రసాన్‌ను శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో సీఆర్పీలు సుమలత, స్వప్న, విజేత, కోఆర్డినేటర్ రాజునాయక్, నారాయణఖేడ్ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నగేష్, సత్యగామ మాజీసర్పంచ్ వెంకన్నముదిరాజ్, తుర్కపల్లితండా మాజీసర్పంచి రవినాయక్, నారాయణఖేడ్ నియోజకవర్గ బీఆర్ఎస్వీ అధ్యక్షులు అంజాగౌడ్, నారాయణఖేడ్ మండల యువత అధ్యక్షులు మచ్చేందర్‌ముదిరాజ్, తాలూకా కురుమసంఘం ఉపాధ్యక్షులు మల్గొండ, తుర్కపల్లి బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు భూమయ్య, మండలనాయకులు శంకర్‌నాయక్, సుధాకర్, డేవిడ్ పాల్గొన్నారు.

## శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి



ఫోటోరైటప్/2,మాట్లాడుతున్న అందె అశోక్

**చేర్యాల, మార్చి 22, ప్రభాతవార్త:**
భారతకమ్యూనిస్టుపార్టీ సిపిఐ నూరుసంవత్సరాల శతజయంతివారోత్సవాలను విజయవంతంచేయాలని సిపిఐ జిల్లాకార్యవర్గసభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని వీరన్నపేట గ్రామంలో సిపిఐ ఎఐటియుసి కార్యకర్తల సమావేశంలో అందె అశోక్ పాల్గొని మాట్లాడుతూ ఈకార్యక్రమానికి ముఖ్యనాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈరి భూమయ్య,పొన్నబోయిన మహేందర్,దండబోయిన వెంకటేష్,బింగి లింగం,శిగుళ్ళ నరేష్,పోకల కనకయ్య,దండబోయిన కనకయ్య,శ్రీనివాస్,బాబు,కుక్కల శ్రీకాంత్,ఎల్లయ్య,మ్యాక సిద్దయ్య,నాగరాజు,భరత్ కుమార్,నకుడు,కనకయ్య,యాదయ్య తదితరులు ఉన్నారు.